జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 132 విశాఖపట్నం | బుధవారం 27 జనవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00

# బహుజన మాక్ అసెంబ్లీ విజయవంతం



- బిల్లులు ప్రవేశ పెట్టిన సంబంధిత శాఖా మంత్రులు
- ఆమోదం తెలిపిన సభ్యులు
- దేశ చరిత్రలో మొదటిసారిగా తప్పులతడకగా బిల్లు ప్రవేశ పెట్టినందుకు మాక్ అసెంబ్లి ముఖ్యమంత్రి అరెస్ట్

**విజయవాడ (ప్రజాపాలన):** బహుజనుల సమస్యలే ప్రధాన ఎజెండాగా రూపుదిద్దుకున్న మాక్ అసెంబ్లీని విజయవాడలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ రాజనీతి మూవ్ మెంట్,పూలే,అంబేద్కర్ రాజనీతి సమితి, స్నేహ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు బహుజన నాయకులు ఎం ఎల్ ఏ లుగా, మంత్రులుగా, ఎం ఎల్ సి లుగా సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ గా జె బి రాజు బహుజన, స్పీకర్ గా స్నేహ సంస్థల చైర్మన్ కటికల శివ భాగ్యా రావు, ముఖ్యమంత్రిగా గూడూరి సీతా మహాలక్ష్మి మరికొందరు బహుజన నాయకులు మంత్రులుగా, ప్రతిపక్ష నాయకులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొదట అంబేద్కర్, పూలే,బుద్ధుడి చిత్ర పటాలకు పూల మాలలు వేసి,కరోనాతో మృతి చెందిన వారి కొరకు ఒక నిమిషం మౌనం పాటించి సభను ప్రారంభించారు.



**గవర్నర్ ప్రసంగం :**

బహుజన గవర్నర్ జె బి రాజు తన ప్రసంగంలో బహుజనులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు, గతంలో ప్రభుత్వ ఆదాయాలు పెరిగినా బహుజనుల స్థితిగతులు మారలేదన్నారు. భూస్వాముల ఆదాయం పెరిగిందే తప్ప నిరుపేదల కష్టాలు తీరలేదన్నారు. బడ్జెట్‌లో బి సి,ఎస్ సి,ఎస్ టి లకు కేటాయించిన నిధులు ఎంత అన్నారు. 85 శాతం జనాభా ఉన్న ప్రజలు అభివృద్ధి చెందకుండానే, బడ్జెట్‌లో కేటాయింపులు జరపకుండానే రాష్ట్రం అభివృద్ధి చెందిందని చెప్పడం అవాస్తవమని తెలిపారు. బిసిల ప్రధాన డిమాండ్ చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు కావాలని, గత ప్రభుత్వం బి సి ల రిజర్వేషన్లు తగ్గించి మిగతా వారికి ఇచ్చిందన్నారు. విద్యకు సంబంధించి గత ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చామని చూపుతుందని కానీ ప్రాథమిక విద్యలో ఇంగ్లీష్ బోధన తప్పనిసరి చేయాలన్నారు, మా అసెంబ్లీ ఇంగ్లీష్ మీడియం కు వ్యతిరేకులను సమాజ వ్యతిరేకులుగా వ్యవహరిస్తామన్నారు. బహుజన స్పీకర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపాల్సిందిగా ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతలను కోరారు. ముఖ్యమంత్రి సీతా మహాలక్ష్మి బహుజన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు ఇది తొలి మెట్టు అన్నారు, ఆ దిశగా కార్యోన్ముఖుల్ని చేస్తున్న గవర్నర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు నర్సింహారావు, రమణలు ధన్యవాదాలు తెలిపిన వారిలో ఉన్నారు.





స్పీకర్ మాట్లాడుతూ మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత స్వాతంత్ర్యం వచ్చిన దేశాలతో మన దేశ అభివృద్ధి ని పోల్చారు. ఈ మాక్ అసెంబ్లీ లో నిర్ణయించే తీర్మానాలు నిజమైన ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా ఉండాలన్నారు. బహుజనులకు కావల్సిన బిల్లులను ప్రవేశ పెట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

**మొదటి బిల్లు:**



సభలో మొదటి బిల్లును ముఖ్యమంత్రి సీతామహాలక్ష్మి ప్రవేశ పెట్టారు. మన జనాభా లో బీసీ ,ఎస్ సి,ఎస్టీ ,ఎంబిసి లు ఎంత శాతం ఉన్నారో నిష్పక్షపాతంగా గణన చేయాలని మొదటి బిల్లును మిగతా 2లో..

# మూడు రాజధానుల ఏర్పాటు తధ్యం

## ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



**విజయవాడ, జనవరి 26 (ప్రజా పాలన) :** ఏపీలో మూడు రాజధానుల అంశం పై ప్రకటన చేసిన సమయం నుండి చర్చ జరుగుతూనే ఉంది. ప్రభుత్వం వీలైనంత త్వరగా మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. అయితే విపక్షాలు మాత్రం అమరావతే ఏపీ రాజధాని అంటున్నాయి. ఇదిలా ఉంటే .. ఈ రోజు రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఏపీ గవర్నర్ ఈ మూడు రాజధానుల అంశం పై ఓ స్పష్టమైన ప్రకటన చేశారు. ఈ వేడుకల సందర్భంగా బిశ్వభూషణ్ హరిచందన్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. అభివృద్ధి కేంద్రీకరణ గతంలో ఇబ్బందులు సృష్టించిందని పేర్కొన్నారు. దాని వల్ల ప్రాంతీయ అసమానతలు తలెత్తాయని చెప్పారు. అందుకే ఏపీ ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణను కీలకంగా భావిస్తోందని చెప్పారు. ప్రాంతీయ సమానతల కోసం మూడు రాజధానులు అవసరమని గవర్నర్ తెలిపారు. విశాఖను పాలనా రాజధానిగా చేయాలని భావిస్తున్నామని స్పష్టం చేశారు. కర్నూలును న్యాయ రాజధానిగా చేయాలనుకుంటున్నామని చెప్పారు. అమరావతి శాసనరాజధానిగా ఉంటుందని బిశ్వభూషణ్ హరిచందన్ చెప్పారు. అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి స్వయం సాధికారికతను సాధించడానికి సంక్షేమ పథకాలను తన ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. ఈ దిశగా కృషి చేస్తోందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో పేదలందరికీ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. ఇల్లు లేని నిరుపేదల కోసం ఇళ్ల పట్టాల మిగతా 7లో..

# ఎర్రకోటపై ఎగిరిన రైతు జెండా

**న్యూఢిల్లీ, జనవరి 26 (ప్రజాపాలన) :** తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన రైతులు 72వ గణతంత్ర దినోత్సవం రోజున ఎర్రకోటవైపుగా దూసుకొచ్చారు. కేంద్ర నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ గత రెండు నెలలుగా ఉద్యమిస్తున్న రైతులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికపై తమ ఉద్యమ జెండాను మిగతా 7లో..



# ఎన్నికల్లో ఏకగ్రీవాలకు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకాలు

**అమరావతి, జనవరి 26 (ప్రజా పాలన) :** జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీ వాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఏకగ్రీవాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతూ మంగళ వారం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామాల్లో సహృద్భావ వాతావరణం ఏర్పాటు చేసేందుకే ప్రోత్సాహకం ప్రకటిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రభుత్వం పేర్కొంది. గతేడాదే ఏకగ్రీవాలకు ప్రభుత్వం నజరానా మిగతా 7లో..

# సీఎస్ ఆదిత్యనాథ్‌ను కలిసిన ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు


**విజయవాడ, జనవరి 26 (ప్రజా పాలన) :** సీఎస్ ఆదిత్యనాథ్ దాస్‌ను ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు కలిశారు. ఎన్నికల నిర్వహణ విషయంలో ఉద్యోగ సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఉద్యోగ సంఘాలతో సీఎస్ చర్చించారు. అనంతరం ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల విధులకు సహకరించాలని సీఎస్ కోరారని తెలిపారు. ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కరోనా వ్యాప్తి ఎక్కువవుతుందని.. ఎస్ఈసీ ఎన్నికల నిర్వహణకే మొగ్గు చూపుతోందని చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. త్వరలో వ్యాక్సిన్ ఇస్తామని సీఎస్ హామీ ఇచ్చారన్నారు. ఎన్నికల విధుల్లో కరోనాతో చనిపోతే రూ.50లక్షల పరిహారం ఇవ్వాలని కోరామని తెలిపారు. సీఎస్ హామీ మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొంటామని చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడించారు.

**సీఎస్ సానుకూలంగా స్పందించారు..**

ఉద్యోగుల సమస్యల పట్ల సీఎస్ సానుకూలంగా స్పందించారని ఏపీ ఎన్జీవో సెక్రటరీ బండి శ్రీనివాస్ తెలిపారు. కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికల్లో పాల్గొంటామని చెప్పారు. ఉద్యోగులకు ఏమీ జరిగినా మిగతా 7లో..



# కరోనా కట్టడికి బైడెన్ కీలక నిర్ణయం!


**వాషింగ్టన్, జనవరి 26 :** కరోనా మహమ్మారి జోరు ప్రపంచంలో ఇంకా కొనసాగుతుంది. ఇప్పుడిప్పుడే పలుదేశాల్లో కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఇదిలా ఉంటే కరోనా వైరస్ పలు విధాలుగా రూపాంతరం చెందుతూ ప్రపంచంపై పడుతుంది. ఇక అమెరికాలో



కరోనా మహమ్మారి జోరు ఇంకా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో కొత్తగా అమెరికా అధ్యక్షుడిగా భాద్యతలు తీసుకున్న బైడెన్ కీలక నిర్ణయం తీసుకోనున్నారు. 26 యూరప్ దేశాల నుంచి వచ్చే పౌరుల ప్రయాణాలపై ఆంక్షలను విధించాలని ఆయన యోచిస్తున్నారు. ఇదే నేపథ్యంలో బ్రెజిల్ ఐర్లాండ్ యూకేలతో మిగతా 7లో..










# బహుజన మాక్ అసెంబ్లీ విజయవంతం




(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపాదించారు. ఈ జనాభా ప్రాతిపదికన ఎవరికెంత చెందాలో వారికి కేటాయించొచ్చన్నారు. దీనిపైజి సభ్యులు నేరేళ్ల కోటేశ్వరరావు,జయరాజ్,దేవదాసు,మంత్రి శ్రీనివాసరావు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ బిల్లు ఆవోదం పొందినట్లుగా స్పీకర్ ప్రకటించారు.

**రెండవ బిల్లు:**

బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి ఉండవల్లి శ్రీనివాసరావు రెండవ బిల్లును ప్రవేశ పెట్టారు, ఎంబిసి లకు అట్రాసిటీ యాక్ట్ కొరకు బిల్లును ప్రతిపాదించారు. ఆత్మగౌరవం చంపుకొని జీవిస్తున్న సంచార జాతి వారికి ఈ బిల్లు రక్షణ కల్పిస్తుంద న్నారు. బీసీ లకు చట్టసభల్లో 50 శాతం కొరకు మరోబిల్లును, బహుజనులకు వృత్తి నైపుణ్యం కొరకు పూలే, అంబేద్కర్ భవనాలు ప్రతీ మండలానికి ఒకటి నెలకొల్పాలన్నది బిల్లు. ఈ బిల్లు కు చంద్రప్రసాద్,రాబర్ట్ అను సభ్యులు మద్దతు పలికారు. ఐతే ఈ బిల్లు ఆమోదం పొందడానికి ముందు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి, బిల్లులో తప్పులు ఉండడంతో దీనికి ఒక నిజానిర్ధారణ కమిటీని నియమించారు, ఆ కమిటీ బిల్లులో దోషాలున్నాయని నిర్ధారించడంతో ముఖ్యమంత్రి ని అరెస్ట్ చేసి కటకటాల్లోకి నెట్టారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ ప్రజాస్వామ్యంలో ఎంత పెద్ద వారైనా చట్టం ముందు అందరూ సమానమే అన్నది ఈ అరెస్ట్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.

**ఆర్థిక శాఖ బిల్లులు**

ఆర్థిక శాఖమంత్రి నేరేళ్ల కోటేశ్వర రావు బిల్లు ను ప్రవేశ పెడుతూ ముఖ్యమంత్రి, గవర్నర్, స్పీకర్ కు మాత్రమే తమ ప్రభుత్వం లో ఉచిత సెక్యూరిటీ ఉంటుందన్నారు, మిగతా వారు సెక్యూరిటీ కావాలంటే కొంత మొత్తం లో ప్రభుత్వానికి చెల్లించాలి అన్నారు.

**బడ్జెట్ కేటాయింపులు:**

బహుజన బడ్జెట్ లో కేటాయింపులు ఆర్థిక మంత్రి చదివి వినిపించారు. 15 శాతం ఎస్ సి లకు, 8శాతం ఎస్ టి లకు, 27శాతం బి సి లకు, ఆరోగ్యానికి 10 శాతం, 2శాతం రోడ్లు, భవనాలకు, ప్రాజెక్టు లు దీర్ఘకాలంలో నిర్మాణం జరుగుతుంది అన్నారు, వ్యవసాయానికి 8 శాతం, విత్తనాలు, ఎరువుల కు బ్రాండ్ కంపెనీలు మాత్రమే అనుమతి అని నకిలీ అని రుజువైతే తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పన్నుల విషయం లో డిప్యూటీ ఫైనాన్స్ మినిష్టర్ క్రాంతి కుమార్ కొన్ని బిల్లులు ప్రతిపాదించారు. ఇంటర్నెట్ కనెక్టివిటీ కొరకు 3 ఎంబీపీఎస్ వరకు పన్ను రాయితీ ,ఆహార ఉత్పత్తులలో 100గ్రామ్ ల ధర 20 రూపాయల లోపు ఉన్న ఉత్పత్తులపై సుంకాన్ని ఎత్తివేయాలని, ప్రాపర్టీ కొనుగోలులో 800 చదరపు అడుగుల లోపు వారికి పన్ను రాయితీ ఆపై వారికి ఒక శాతం పన్ను విధించారు. సోషల్ వెల్ఫేర్ మంత్రి 4 ఎకరాలు పేదలకు ఉచితం గా ఇవ్వాలని బిల్లును ప్రవేశ పెట్టారు. తరువాత హెూమ్ శాఖ, న్యాయ శాఖ మంత్రులు తమ బిల్లులను ప్రవేశ పెట్టగా అడ్మినిస్ట్రేషన్ శాఖా మంత్రి కొత్తగా కులాంతర వివాహాలు చేసుకున్న వారిని సమతా కులంగా పరిగణిస్తూ బిల్లు ను ప్రవేశ పెట్టారు. మొత్తం 27 బిల్లులు సభలో ప్రవేశ పెట్టగా అన్నింటిని సభ్యులు ముక్తకంఠంతో ఆమోదించడం కొసమెరుపు.
























# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కారంపూడి, ప్రజాపాలన :** పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయం లో తహసిల్దార్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్ పంచాయతీ ఆఫీసులో శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా జాతీయ పతాకాన్ని ఎగరేసి సెల్యూట్ చేశారు మనజాతిపిత మహాత్మా గాంధీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలనలో వందల సంవత్సరాలు నరకం అనుభవించి వేలాది మంది మహనీయులు ప్రాణాలర్పించి మన దేశానికి స్వతంత్రం తీసుకువచ్చి మనకంటూ ఒక రాజ్యాంగం ఏర్పాటు చేసి మనకు పూర్తి స్వేచ్ఛని చ్చారని స్వతంత్రం వచ్చిన పూర్తి రాజ్యాంగం నిర్మాణం భారతదేశ సైన్య నిర్వహణ లాంటివి ఈరోజు అమల్లోకి వచ్చాయని ప్రపంచ దేశాలలో ఎక్కడ లేని స్వేచ్ఛ మన భారతదేశం లోనే ఉందని ఇప్పుడు మనం అనుభవించే స్వేచ్ఛ ఈ ఆనంద జీవితానికి గతంలో లో వేలాది మంది వీరుల అమరుల త్యాగానికి ప్రతీకమని ఈ సందర్భంగా వారు తెలిపారు. తాసిల్దార్ ప్రసాదరావు ఎంపిడిఓ బాలునాయక్ పంచాయతీ సెక్రెటరీ కాశీ విశ్వనాధం కారంపూడి ఎస్సై గల్లా రవి కృష్ణ శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు రోడ్డు భద్రతపై అవగాహన కలిగిఉండాలి : రోడ్డు సేఫ్టీ ఎన్జీవో




**నరసరావుపేట, ప్రజాపాలన :** 32వ జాతీయ రహదారిభద్రత అవగాహన తొమ్మిదో రోజులో భాగంగా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ తమ సభ్యుల ద్వారా గుంటూరులో ఉన్న వివిధ లారీ ఆపరేటర్ అసోసియేషన్ సభ్యులకు రోడ్డు భద్రతా అవగాహన కలిపించటం జరిగింది. ముఖ్యంగా ట్రక్ డ్రైవర్లు అధిక వేగంతో వాహనాలు నడుపరాదు అని, జాతీయ రహదారిపై తప్పని సరిగా లైన్ డిసిప్లిన్ పాటించాలి అని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దు అని, ప్రతి ఒక్కవాహనానికి ఫాస్టెగ్ పెట్టుకోవాలి అని రోడ్డు ప్రమాదం జరిగప్పుడు గాయపడిన వారికి సహాయం చేయాలని తెలిపి వారికి రోడ్డు భద్రతా కరపత్రాలు అందజేయడం జరిగింది అని ఆ సంస్థ ప్రెసిడెంట్ తెలిపారు ఈ రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు కోటేశ్వరరావు బాషా వెంకటేశ్వర రావు సాంబశివరావు పాల్గొన్నారు.

# శ్రీచక్ర సిమెంట్స్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



**కారంపూడి, ప్రజాపాలన :** స్థానిక శ్రీచక్ర సిమెంట్స్ కర్మాగారంలో గణ తంత్ర వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి చీఫ్ జనరల్ వేనేజర్ డివిడిఎస్ఎన్ మూర్తి జాతీయ జెండా ను ఎగురవేశారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మహానుబావుల త్యాగ ఫలితమే మనకు స్వతంత్రం దక్కి రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చుకున్నామని అయన అన్నారు మహానుభావుల ఆశయసాధనకు నేటి యువత కృషి చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అయన అన్నారు ఈ కార్యక్రమన్ని ముందుగా మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, బాబాసాహెబ్ అంబేద్కర్ తదితర జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చక్ర సిమెంట్స్ పర్సనల్ మేనేజర్ పి. బాలమురళీ కృష్ణ, శ్రీచక్ర సిమెంట్స్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బి. సత్యలింగ మూర్తి వివిధ శాఖల అధికారులు సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట. ప్రజాపాలన :** నరసరావు పేట పార్లమెంటరీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు డీసీసీ అధ్యక్షుడు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్‌ను ఎన్నికోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్ గా డాక్టర్ అంబేద్కర్ ఛైర్మన్‌ను నియమించారు. రాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ



దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు.
బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశ యాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం వేళ గణతంత్ర పరేడ్‌కు పోటీగా అదే రోజున సాగు చట్టాలకు వ్యతిరేకంగా భారీఎత్తున రైతుల పరేడ్ నిర్వహించడం గమనార్హం. ప్రజలు పోరాడి సాధించిన ఈ గణతంత్రంలో రైతులు, కార్మికులు లేకుంటే కండపుష్టి వచ్చేది కాదని, ఆ రోజు స్వాతంత్ర్యం తెచ్చిందీ రైతులే.. ఈ 74 ఏళ్ల స్వతంత్ర భారతం యొక్క మనుగడను కాపాడుతున్నదీ రైతులే అని వారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలిపారు. వీదేశీ పాలన పూర్తిగా అంతరించి, అధికారాన్ని అప్పగించిన గురుతులే రిపబ్లిక్ డే! స్వతంత్ర దేశంగా పురుడుపోసుకుని ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరిందని, మన దేశం కోసం త్యాగం చేసిన ఎందరో మహానుభావుల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకు వెళ్లాలని పార్టీ కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు నిమ్మకాయల బాజీ,సీదా కృష్ణా రావు, మాబు జాను,మాజీ కౌన్సిలర్ ఆర్. శ్రీనివాసరావు,మాను కొండ శ్రీనివాస రావు, యూత్ నాయకులు నటరాజ్, బాషా పీర్,దేవానందు బీసీ నాయకులు రమేష్,కొండలు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీ .ఓ నంబర్ 77ను రద్దు చేయకపోతే సీఎం ఇంటి ముట్టడి




**బాపట్ల, ప్రజాపాలన :** జీ.ఓ నంబర్ 77 ను రద్దు చేసి రాష్ట్ర వ్యాప్తం గా విద్యార్థుల భవిష్యత్తు ను కాపాడాలనే ఉద్దేశ్యం తో సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టిన రాష్ట్ర నాయకుల అక్రమ అరెస్టుకు నిరసనగా.. వారిపై అత్యాచార కేస్ లు పెట్టిన పోలీసుల తీరు కు నిరసనగా... మరియు జైలు లో ఉన్న టి యన్ ఎస్ యఫ్ నాయకులకు మద్దతు గా ఈ రోజు బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నిరాహార దీక్ష లో పాల్గొన్న బాపట్ల పార్లమెంట్ టి యన్ ఎస్ యఫ్ ప్రధానకార్యదర్శి కుర్రా ధనేంద్ర కుమార్, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు కొల్లూరి వెంకట్రావు, బాపట్ల పట్టణ తెలుగు యువత అధ్యక్షులు సలగల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెంప పెట్టు



**బాపట్ల ప్రజాపాలన :** స్థానిక వేగేశన ఫౌండేషన్ కార్యాలయం లో జరిగిన విలేఖరుల సమావేశం లో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కై భారత దేశ అభివృద్ధి కై దేశదేశాలు తిరిగి రాజ్యాంగాన్ని రచిస్తే... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు తీసుకొచ్చి ప్రతి ఒక్క బడుగు బలహీన వర్గాలు రాజ్య పాలనలో భాగం అయ్యే విధం గా సంస్కరణ చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం పంతాలకు పోయి... ఓడిపోతాము అన్న భయం తోనో... మరేదైనా భయం తోనో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసి రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బ తీయడానికి చివరి వరకు కృషి చేసినా చివరకు ధర్మమే గెలిచిందని, న్యాయమే నిజమైందని... రాష్ట్రం లో జరుగుతున్న ఉన్మాద రాజకీయానికి వ్యతిరేకం గా రాష్ట్రం లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎట్టి పరిస్థితుల్లో జరపాలని నిన్న సుప్రీం కోర్టు తీర్పు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చెంప పెట్టు అని అన్నారు. నవసమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజలకు అందిస్తే ఆ రాజ్యాంగాన్ని రక్షించాల్సింది పోయి...ఆ రాజ్యాంగానికి తూట్లు పొడిస్తున్న అధికార పక్షానికి భారత రాజ్యాంగం మీద గానీ భారత రాజ్యాంగ సృష్టికర్త బి.ఆర్.అంబేద్కర్ మీద ఏ మాత్రం చిత్తుశుద్ధి లేకుండా వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయం గా పని చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు పార్టీ గెలుపే కాంక్ష గా... పార్టీ బలోపేతమే లక్ష్యం గా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ,రాష్ట్ర పార్టీ పరిశీలకులు పమిడి భాస్కరరావు, బాపట్ల నియోజకవర్గ, అధ్యక్షులు తోట నారాయణ, బాపట్ల పట్టణ పార్టీ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర రావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు,మాజీ ఎంపీపీ మానం విజేత, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని,తదితర పార్టీ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15000 రూపాయలు విలువ చేసే రిక్షా బహుమతి



**బాపట్ల ప్రజాపాలన :** బాపట్ల మండలం హైదరుపేట కు చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని జకరయ్య పార్టీ మీద అభిమానం తో ప్రతి 15 రోజులకు ఒకసారి నందమూరి తారక రాముని విగ్రహాన్ని కడిగి తను రిక్షా తొక్కిన డబ్బులతో పూల దండ వేస్తున్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర పార్టీ కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు, ఈ రోజు గణ తంత్ర దినోత్సవం, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు జన్మదినాన్ని పురస్కరించుకుని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా 15000 రూపాయలు విలువ చేసే రిక్షాను బహుకరించడం జ రిగింది. ఈ కార్యక్రమం లో టి.డి.పి నాయకలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# బాపట్లలో ఘనంగా ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకలు



**బాపట్ల, ప్రజాపాలన :** బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు జన్మదినం సందర్భంగా బాపట్ల పట్టణం లోని వేగేశన ఫౌండేషన్ కార్యాలయం లో రాష్ట్ర పార్టీ కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు ఆధ్వర్యం లో కేక్ కటింగ్ చేసి ఏలూరి సాంబశివరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు...తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర వేడుకలు

**పెనుగంచిప్రోలు, జనవరి 26 (ప్రజాపాలన) :** పెనుగంచిప్రోలు గ్రామంలోనిఈ రోజున స్థానిక శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం ఆవరణలో 72వ గణతంత్ర వేడుకలు ఘ నంగా జరిగాయి,ఈ గణ తంత్ర వేడుకలకు జెండా ఆ విష్కరణ శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం ఏ ఈ ఓ జంగం శ్రీనివాసరావు ఆవిష్కరించారు,ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జెండా ఆవిష్కరించి 72వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకోవడం మన అదృష్టమని అన్నారు. ఒంగోలు శ్రీను గరికిపాటి శ్రీనివాసరావు సాయి దేవస్థానం సి బ్బంది శ్రీనివాసరావుహొంగార్డ్స్ , నాయి బ్రా హ్మణ సంఘం నాయకులు కొలిపాక బ్రహ్మం కొ లిపా క రాము సెక్యూరిటీ ఇంచార్జ్ కోల్ల కోటే శ్వర రావు సి బ్బంది పాల్గొన్నారు.



మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం


బుధవారం 27 జనవరి 2021

# కనుమరుగవుతున్న సామ్యవాద స్ఫూర్తి

ప్రతి రాజ్యాంగానికి ఒక తత్వం ఉంటుంది. భారత రాజ్యాంగ తత్వాన్ని స్పష్టంగా వ్యక్తీకరించేది ప్రవేశిక లేక పీఠిక. ప్రవేశిక భారత రాజ్యాంగానికి పరిచయం వంటిది. ఇది రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను, ఆకాంక్షలను, లక్ష్యాలను ప్రతిబింబిస్తుంది. 1946 డిసెంబర్ 13న రాజ్యాంగ పరిషత్తులో నెహ్రూ ప్రవేశపెట్టిన ఆశయాల తీర్మానమే ప్రవేశికకు మూలాధారం. 1976లో భారత రాజ్యాంగం 42వ సవరణ చట్టం తరువాత ప్రవేశికలో ఉన్న వాక్యములు ఇవి: 'భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని ఒక సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలలో స్వాతంత్ర్యాన్ని, అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేర్చుకోవడానికి, వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను, సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి హామీ ఇస్తూ 1949 నవంబర్ 26వ తేదీన మన రాజ్యాంగ పరిషత్తులో చర్చించి ఆమోదించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము'. ఈ ప్రవేశిక వల్ల భారత రాజ్యాంగం బ్రిటిష్ పార్లమెంట్ ఇచ్చే దానం కాదనీ, దీనిని భారత ప్రజల తరఫున రాజ్యాంగ పరిషత్ సభ్యులు రూపొందించారనీ, దీన్ని 'భారత ప్రజలమైన మేము మాకు మేము... సమర్పించుకుంటున్నాము' అనీ అర్థం వస్తుంది. ఇది మన సార్వభౌమాధికారాన్ని చాటుతుంది.

ప్రవేశికలోని పదజాలంలో 'సామ్యవాదం' ఒక ముఖ్యమైన భాగం. ఆర్థికంగా సామాజికంగా అసమానతలు లేకుండా దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించడం, సమ సమాజాన్ని స్థాపించడమే సామ్యవాదం. 1955లో నెహ్రూ చెన్నైకి సమీపాన గల ఆవడి భారత జాతీయ కాంగ్రెస్‌లో సామ్యవాద సమాజాన్ని లక్ష్యంగా పేర్కొన్నారు. సామ్యవాదం పట్ల ఆకర్షితులైన జాతీయ నాయకులలో నెహ్రూ ప్రముఖులు. రాజ్యాంగ రచనలోనూ ఆదేశిక సూత్రాల్లో సామ్యవాద స్ఫూర్తి కనిపిస్తుంది. అందులో భాగంగానే ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు, గరీబీ హటావోలను అమలు చేయడం జరిగింది. నేటి కాలంలో సామ్యవాద స్ఫూర్తి ఇసుమంతయినా కనిపించడం లేదు. ప్రైవేటీకరణ, సరళీకరణ, కార్పొరేటీకరణల విజృంభణ కొనసాగుతుంది. దీంతో ధనవంతులు ప్రపంచ ధనవంతుల జాబితాలో పైపైకి ఎగబాకుతుంటే పేదవారు తినడానికి తిండిలేక మరింత పేదవారిగా మారుతున్నారు. పాలకులు రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి సామాన్య ప్రజల సంక్షేమం గురించి ఎటువంటి చర్యలు చేపట్టకుండా, కార్పొరేట్ల అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయడం బాధాకరం. సామ్యవాదం మాత్రమే కాదు ప్రవేశికలో ప్రధానంగా కనిపించే సార్వభౌమత్వం, ప్రజాస్వామ్యం, గణతంత్రం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం... ఇవన్నీ కేవలం పదాలుగా మాత్రమే మిగిలిపోతున్నాయి. రాజ్యాంగ భావనలుగా దేశంలో అమలుకు నోచుకోవటం లేదు. ప్రతి ఒక్క భారతీయుడు రాజ్యాంగ చైతన్యాన్ని పెంపొందించుకొని, రాజ్యాంగ విలువల అమలును పరిశీలిస్తూ, సక్రమంగా అమలు జరిగేందుకు తనవంతు కృషి చేయాలి. అప్పుడే నిజమైన గణతంత్రం దినోత్సవం.

# మోదీ పాలనలోనే అంబేడ్కర్‌కు గౌరవం





భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 71 సంవత్సరాలు పూర్తయ్యాయి. అయితే ఆ రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందాయా, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ కన్న కలలు నెరవేరాయా అన్న అనుమానాలు అనేకమంది వ్యక్తం చేస్తుండడం కద్దు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ ఏడు దశాబ్దాల్లో దాదాపు అయిదున్నర దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీయే ఈ దేశాన్ని పాలించింది. కాంగ్రెస్ పాలకులు రాజ్యాంగద్రోహానికి పాల్పడ్డారు. అంబేడ్కర్ స్మృతిని గౌరవించడంలో ఉపేక్ష చూపారు. ఈ శోచనీయ, గర్హనీయ వాస్తవాల నేపథ్యంలో దేశ ప్రస్తుత రాజకీయ తీరుతెన్నుల్ని అర్థం చేసుకోవడం ఎంతో అవసరం.

భారత రాజ్యాంగాన్ని ఒక పవిత్రగ్రంథంగా భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం ఔదల దాల్చింది. మన రాజ్యాంగ ప్రాధాన్యం గురించి, అంబేడ్కర్ ఆశయాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు ఏటా నవంబర్ 26ను 'రాజ్యాంగదినం' (కానిస్టిట్యూషన్ డే)గా పాటించాలని 2015లో మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. 2015 అక్టోబర్ 11న ముంబైలో అంబేడ్కర్ సమానత్వ విగ్రహానికి శంకు స్థాపన చేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. మన దేశం పరాయిపాలన నుంచి విముక్తమై ఒక సర్వసత్తాక, సార్వభౌమిక దేశంగా ఏర్పడిందని చెప్పే ఒక కీలక తార్కాణం 'భారత రాజ్యాంగం'. భారత రాజ్యాంగం నిర్దేశించిన ప్రమాణాల ఆధారంగా ప్రధాని మోదీ ఆ అత్యున్నత పదవి చేపట్టారు. ఆయన సారథ్యం వహించిన భారతీయ జనతా పార్టీని ఈ దేశప్రజలు రెండుసార్లు అత్యధిక మెజారిటీతో ఎన్నుకున్నారు. అనేక రాష్ట్రాల్లో బిజెపికి పట్టం కట్టారు. పార్లమెంట్‌లో మెజారిటీ పార్టీ నాయకుడైన ఒక ప్రధానమంత్రి, ఆయన మంత్రిమండలి తమ శ్రేయస్సు కోసం తగిన నిర్ణయాలు తీసుకోవడానికిగాను ఈ దేశప్రజలు వారికి అధికారాన్ని కల్పించారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన ఒక ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాజ్యాంగవిహితం కాకుండా ఎలా ఉంటాయి? గతంలో వలే రాజ్యాంగాన్ని కాలరాచి, ప్రాథమిక హక్కులను బుట్టదాఖలుచేసి, ప్రతిపక్షాలను జైళ్ల పాలు చేసి, సామాన్యప్రజల గొంతు నొక్కి, ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్రప్రభుత్వాలను కూలదోసి, ఒకే కుటుంబపాలనను దశాబ్దాలుగా అమలు చేసి, ప్రధానమంత్రిని కీలుబొమ్మగా మార్చిన చీకటిరోజులు ఇప్పుడు మచ్చుకైనా కనపడవు. ఆ చీకటి రోజులకు సారథ్యం వహించిన శక్తులు ఇవాళ తుడిచిపెట్టుకుపోయే దశలో ఉన్నా మోదీ రాజ్యాంగ వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని దుష్ప్రచారానికి లంకించుకోవడంలో ఆశ్చర్యం లేదు.

పౌరులకు ప్రాథమిక హక్కులను ఇవ్వడం మాత్రమే కాదు, బాధ్యతలు, ప్రాథమిక విధులనూ రాజ్యాంగం నిర్దేశించిందని మోదీ పదే పదే గుర్తుచేశారు. ప్రతి పాఠశాల, కళాశాలలో రాజ్యాంగం గురించి నవతరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టీకరించారు. హక్కులకూ విధులకూ మధ్య సమతుల్యతను చక్కగా పాటించినప్పుడే మనదేశం బలోపేతమవుతుందని మహాత్మాగాంధీ చెప్పిన మాటల్ని ఆయన ఉటంకించారు. రాజ్యాంగంలోని నాలుగో విభాగంలో దేశ పౌరుల విధులను స్పష్టంగా నిర్దేశించారు. రాజ్యాంగంతో పాటు మన జాతీయ పతాకానికి, జాతీయ గీతానికి, వ్యవస్థలకు, ఆదర్శాలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వ్యవస్థల్ని ప్రక్షాళన చేయడం, భారతీయ సంస్కృతి, సామాజిక విలువలను గౌరవించడం, మనదేశ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేయడం, విచ్ఛిన్నకర శక్తులకు ప్రోత్సాహం అందించకపోవడం, దేశభద్రత, సమగ్రత విషయంలో అందరూ కలిసికట్టుగా పనిచేయడం అనేవి మన ప్రధాన విధులు. భారతీయ జనతాపార్టీ ఇందుకు భిన్నంగా ఏమీ ఎక్కడా పేర్కొనలేదు. అయితే మన జాతి విలువలకు, సమగ్రతకు ప్రాధాన్యమీయని వారు, సంఘవ్యతిరేక విచ్ఛిన్నకర శక్తులకు, ఉగ్రవాదులకు ఊతం ఇచ్చేవారు, కులతత్వాన్ని ప్రోత్సహించేవారు తమ హక్కులను కాలరాస్తున్నారంటూ మాట్లాడడం ఏ విధంగా సమర్థనీయం అవుతుంది? దేశం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడానికి వెనుకాడేవారు, దేశభక్తికి విలువనీయని వారు రాజ్యాంగానికి ఏ విధంగా విలువ ఇవ్వగలరు? ఈ 72వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ ప్రశ్నలు చర్చనీయాంశాలు కావాలి.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగానికి ఏ మాత్రం విలువ ఇవ్వలేదు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు సముచిత గౌరవం ఇవ్వలేదు. ఒక విధంగా అవమానించింది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్నాళ్లూ ఆ మహానుభావుడు రచించిన ఏ పుస్తకాన్నీ తిరిగి ప్రచురించలేదు. ఏ సంస్థనూ ఆయన పేరుతో నెలకొల్పలేదు. వీపీ సింగ్ హయాంలోనే పార్లమెంట్ సెంట్రల్ హాలులో ఆయన చిత్రాన్ని ఆవిష్కరించారు. నేషనల్ ఫ్రంట్ హయాంలోనే ఆయనకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు. అంబేడ్కర్ రాజ్యాంగ అసెంబ్లీలోకి ప్రవేశించడం కూడా కాంగ్రెస్‌కు అసలు ఇష్టం లేదు. మహాత్మాగాంధీ, డాక్టర్ రాజేంద్రప్రసాద్, సర్దార్ పటేల్ మూలంగానే అంబేడ్కర్ రాజ్యాంగ అసెంబ్లీలో ప్రవేశించి ముసాయిదా కమిటీకి చైర్మన్ కాగలిగారు. గాంధీజీ మూలంగానే దేశ న్యాయశాఖ మంత్రి అయ్యారు. అయినా అంబేడ్కర్‌కు సరైన గౌరవం ఇవ్వనందువల్లే ఆయన తన పదవి నుంచి వైదొలిగారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆయనపై పోటీ చేసి ఓడించింది. కశ్మీర్‌లో 370 అధికరణను తీవ్రంగా వ్యతిరేకించిన అంబేడ్కర్, కశ్మీర్‌ను అన్ని రాష్ట్రాలతో సమానంగా చూసేందుకు 365- ఏ అధికరణను రూపొందించిన విషయం మరిచిపోరాదు. ఈ నేపథ్యంలో ఏడు దశాబ్దాలకు పైగా అల్లకల్లోలంగా ఉన్న కశ్మీర్‌ను భారతదేశంలో అంతర్భాగం చేయాలని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వం నిర్ణయించడంతో రాజ్యాంగానికి పూర్తి న్యాయం చేసినట్లయింది. జమ్మూ-కశ్మీర్, లద్దాఖ్ విభజన, 370 అధికరణ కింద ప్రత్యేక ప్రతిపత్తి రద్దుతో ఒకే దేశం- ఒకే రాజ్యాంగం అమలులోకి వచ్చినట్లయిందని 2020 రిపబ్లిక్ డే సందర్భంగా ప్రధానమంత్రి ప్రకటించారు. కశ్మీర్ ప్రజల ఆకాంక్షలను సంపూర్ణంగా నెరవేర్చడం, భారతదేశంలో మహిళలు, దళితులు, గిరిజనుల కోసం ప్రకటించిన పథకాలు కశ్మీర్‌లోనూ అమలు చేయడం తమ ప్రభుత్వ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో మాత్రమే అంబేడ్కర్ స్మృతి చిరస్మరణీయంగా నిలిచిపోయే అనేక నిర్ణయాలను తీసుకున్నారు. ఆయన జీవనయానంలో మైలు రాళ్లుగా నిలిచిన పలు ప్రదేశాలను అభివృద్ధిపరచి ఆయన పేరుతో వివిధ ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారు. ఇవాళ రాజ్యాంగాన్ని, అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకున్న నిజమైన దేశ భక్తులకూ, దేశాన్ని దశాబ్దాలుగా దోచుకుని కూడా ఇంకా అధికారం కోసం వెంపర్లాడుతూ కుట్రలు చేస్తున్న శక్తులకు మధ్య ఘర్షణ జరుగుతోంది. ఎవరు నిజాయితీగా దేశం కోసం తపిస్తున్నారో ప్రజలకు తెలుసు.

# అగాధాల్లో ప్రజాస్వామ్య ఆరాటాలు




రాజకీయ స్వేచ్ఛకు సామాజిక, ఆర్థిక స్వాతంత్ర్యాలు తోడయినప్పుడే మన ప్రజాస్వామ్యం పరిపూర్ణమవుతుంది. 1949 నవంబర్ 25న రాజ్యాంగసభలో డాక్టర్ అంబేడ్కర్ ఇలా ఉద్ఘాటించారు: '1950 జనవరి 26న వైరుధ్యాల జీవితంలోకి మనం ప్రవేశించనున్నాం. రాజకీయాల్లో మనకు సమత్వం ఉంటుంది. సామాజిక, ఆర్థిక జీవితంలో అసమానత ఉంటుంది. రాజకీయాల్లో గుర్తింపు పొందిన సూత్రం: ఒక మనిషి- ఒక ఓటుబీ ఒక్క ఓటు- ఒక విలువ. మన సామాజిక, ఆర్థిక జీవితంలో మన సామాజిక, ఆర్థిక వ్యవస్థల కారణంగా ఒక మనిషి- ఒక విలువ అనే సూత్రాన్ని అంగీకరించకపోవడం కొనసాగుతోంది. మనం ఇలా ఎంతకాలం వైరుధ్యాల జీవితాన్ని గడపాలి? ఎంతకాలం సామాజిక ఆర్థిక జీవితాల్లో సమానతను తిరస్కరిస్తూ బతకాలి? ఇలా దీర్ఘకాలం తిరస్కరిస్తూ ఉంటే మన రాజకీయ ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లుతుంది. ప్రజాస్వామ్య విరుద్ధమైన ఈ అసమానతలను మనమంతా సమైక్యమై వీలైనంత త్వరలో రూపుమాపకపోతే ఈ సాంఘిక, ఆర్థిక అసమానతల ద్వారా బాధింపబడే ప్రజానీకంలో సహనం నశించిపోయి వారు తిరుగుబాటు చేయడం తప్పదు. ఒకవేళ అలాంటిదే సంభవిస్తే ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి మనం నిర్మించిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ తునాతునకలైపోతుంది'. సామాజిక, ఆర్థిక జీవితంలో సమానత్వాన్ని నెలకొల్పడమే భారత రాజ్యాంగ ప్రధాన లక్ష్యం. సర్వత్రా జాతి సమతుల్య పురోగతికి దోహదం చేసే రాజ్య పాలనా పద్ధతిని నిరంతరం అనుసరించేందుకు సామాజిక, ఆర్థిక సమత్వాలు తప్పనిసరి అని భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ నిర్దేశించారు. మరి మన ప్రజాస్వామ్య గతిశీలత ఎలా ఉంది? రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగానే దేశ పాలన సాగుతోందా? ఈ అంశాలను నిశితంగా పరీక్షించుకోవాల్సిన సమయమిది. అంతేకాదు, సరైన ప్రభుత్వాన్ని ఎంపిక చేసుకోవడంలో దేశ పౌరుల పరిణతిని కూడా మూల్యాంకనం చేయవలసిన అవసరముంది. 'విలువల ఆధారిత రాజకీయాలను మన రాజకీయపార్టీలు త్యజించాయి. ఏ విధంగానైనా సరే అధికారాన్ని సాధించుకుని, నిలుపుకోవడమే వాటి లక్ష్యమైపోయింది. ఫిరాయింపుల వ్యతిరేక చట్టాన్ని సైతం అవకాశవాద రాజకీయాలు తప్పించుకోగలుగుతున్నాయంటే మన రాజకీయాల్లో విలువల పాటింపు ఎంత అల్పంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికారమే పరమావధిగా వ్యవహరిస్తున్న పార్టీలు, నాయకులు ఏ చట్టాన్ని అయినా సరే తమకు అనుకూలంగా ఉపయోగించుకోగలుగుతున్నారు.

కొవిడ్ మహమ్మారితో దేశ ఆర్థికవ్యవస్థ అతలాకుతలమైపోయింది. కోట్లాది ప్రజలు ఉద్యోగాలు, ఉపాధులను కోల్పోయారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కొత్త పార్లమెంటు భవన నిర్మాణానికి పూనుకోవడం సమంజసమేనా? పార్లమెంటు సభ్యుల సంఖ్యను పెంచవలసిన అవసరం ఏముంది? సభ్యుల సంఖ్య పెరిగినంత మాత్రాన చర్చల స్థాయి మెరుగుపడుతుందా? ఇప్పటికే అర్థవంతమైన చర్చలు చారిత్రక స్మృతులుగా మిగిలాయి. ప్రజాప్రతినిధులు వ్యక్తిగత విమర్శలకు ప్రాధాన్యమిస్తున్నారు. వివేచనారహితంగా దుర్భాషలకు పాల్పడుతున్నారు. అధికార వ్యవస్థలో భాగంగా కొనసాగేందు కోసం పార్టీ అధినేతలకు భజనపరులవుతున్నారు. ప్రజలకు ఏది మంచి, ఏది చెడు అనే విషయాన్ని తర్కించడమే లేదు. జనాకర్షక నేతల పట్ల అపరిమిత ఆరాధనా భావాన్ని ప్రజల మనస్సుల్లో నెలకొల్పుతున్నారు. రాజ్యాంగ సభలో డాక్టర్ అంబేడ్కర్ చేసిన మరో హెచ్చరికను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం సముచితంగా ఉంటుంది. 'ఇండియాలో భక్తి లేక ఆరాధన లేక వీరపూజ రాజకీయాలలో పాలు పంచుకుంటోంది. ఈ భక్తి ప్రభావం ఎంత గొప్పగా ఉంటుందంటే ప్రపంచంలో మరే దేశ రాజకీయాల్లోనూ దానికి సమానమైన ప్రభావం ఉండదు. మతంలో భక్తి, మోక్ష మార్గమవచ్చేమో కానీ రాజకీయాల్లో ఆరాధన నియంతృత్వానికి దారితీసే బాట'. వివేచన కోల్పోయిన ప్రజలు సరైన నిర్ణయాలు ఎలా తీసుకోగలుగుతారు? ఈ ధోరణులు కొనసాగితే మన ప్రజాస్వామ్యం సమున్నతమవుతుందా?

సమాజంలోని దుర్బలవర్గాల వారిపై దాడులు, దౌర్జన్యాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల జరిగిన పరిణామాలే ఇందుకు నిదర్శనం. పాలకులు సంకుచిత వైఖరులను విడనాడడం లేదు. సమర్థపాలన అందించడంలో విఫలమవుతున్నారు. కాలం చెల్లిన చట్టాల ప్రభావంతో ప్రజలు సంప్రదాయాలకు భిన్నంగా, స్వేచ్ఛాయుత ఆలోచనలు చేయలేకపోతున్నారు. ప్రజలు తమకు తాముగా ఎదిగేందుకు రాజకీయ పక్షాలు తోడ్పడడం లేదు. ఎంతసేపూ వారు తమపై ఆధారపడి ఉండేలా చేయడమే పాలక, ప్రతిపక్షాల లక్ష్యంగా ఉంది. మరి సమాజంలోని అట్టడుగు వర్గాలలో వ్యవస్థాపనా సామర్థ్యం ఎలా వృద్ధి చెందుతుంది? నిర్వహణా నైపుణ్యాలు కొరవడినవారు ఆర్థిక అభ్యున్నతిని ఎలా సాధించగలుగుతారు? అట్టడుగువర్గాల వారికి ఆర్థిక సమానత్వాన్ని సమకూర్చడమనేది ఒక దీర్ఘకాలిక ప్రక్రియ. తక్షణ ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వని దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారానే నిజమైన ఆర్థికాభ్యున్నతి సాధ్యమవుతుంది. అయితే రాజకీయపార్టీలు దుర్బలవర్గాల వారిని తమ ఓటు బ్యాంకులుగా మాత్రమే పరిగణించడం పరిపాటి అయిపోయింది పన్నుల రూపేణా ప్రజలు చెల్లించే సొమ్మును సంక్షేమ కార్యక్రమాల పేరిట విచక్షణారహితంగా వ్యయపరుస్తున్నారు. దీనివల్ల సదరు ప్రజలకు నిజమైన సంక్షేమం సమకూరకపోగా ఆర్థికవ్యవస్థ మొత్తంగా నష్టపోతోంది. దేశానికి ఇదేమంత శుభస్కరం కాదు.

మన స్వతంత్ర ప్రస్థానం ప్రజాస్వామ్య బాటలో సాగాలని నిర్ణయించుకున్నాం. అయితే ఈ విషయంలో మన జాతి ఏ విధమైన పురోగతిని సాధించిందో నిర్ధారించేదెవరు? ప్రజలను చైతన్యపరిచి, అధునాతన ఆర్థిక కార్యకలాపాలలో, నవీన సామాజిక రీతుల్లో పరిపూర్ణ భాగస్వాములు అయ్యేలా వారిని తీర్చిదిద్దేదెవరు? రాజకీయ స్వార్థపరత్వాన్ని అదుపుచేసేదెవరు? ఇవన్నీ బృహత్తర బాధ్యతలు. అవి సమస్త దేశ పౌరుల కర్తవ్యాలు. మరీ ముఖ్యంగా ఆ విధ్యుక్త ధర్మనిర్వహణలో 'మీడియా' ముఖ్య పాత్ర వహించవలసి ఉంది. 'ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలో సుపరిపాలనకు వార్తాపత్రికలే ప్రాథమిక ప్రాతిపదికలు' అని అంబేడ్కర్ అన్నారు. ప్రజలను చైతన్యపరిచే బాధ్యతలను పత్రికలు సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రజాస్వామ్యం ఆరోగ్యకరంగా వర్ధిల్లుతుంది. అయితే మన దేశంలో ఇప్పుడు ఇటువంటి పరిస్థితులు ఉన్నాయా? ప్రతి పౌరుడూ ఆలోచించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. దేశ పురోగతిలో పౌరులందరూ భాగస్వాములు అయినప్పుడే స్వాతంత్ర్యం సార్థకమవుతుంది. వృద్ధిరేటు వెంపర్లాటలో సమాజంలోని అట్టడుగువర్గాల వారి అభ్యున్నతిని నిర్లక్ష్యం చేస్తే అసమానతలు పెచ్చరిల్లిపోవడం ఖాయం. ఉన్న స్థితి నుంచి ఉన్నతస్థాయికి అధిరోహించగల సామర్థ్యాలను చరిత్ర వంచితులైన అభాగ్యులకు సమకూర్చడమే జాతి సాధించే సమస్త విజయాలకు ప్రామాణికం కావాలి. సామాజిక అవరోధాలను రూపుమాపి, సమున్నత లక్ష్యాల దిశగా జాతి సంఘటితమయ్యేందుకు దోహదం చేసే చట్టాల నిర్మాణం మాత్రమే అంబేడ్కర్ ఆశించిన, నిర్దేశించిన రాజ్యపాలనా పద్ధతికి తార్కాణమవుతుంది.

# మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో 72వ గణతంత్ర దినోత్సవం




**విజయవాడ, (ప్రజాపాలన) :** 72 గణతంత్ర దినోత్సవం రాణి గారి తోట లో ఉన్న మన దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి విగ్రహానికి పూలమాలలు వేసిన మానవ హక్కుల పరిరక్షణ సంస్థ కృష్ణా జిల్లా వైస్ చైర్మన్ మద్దూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మనదేశంలో అనేకమైన జాతులు తెగలు మతాలు కలసి ఒకటిగా మానవ సమూహాలలో కోసం రాయబడింది భారత రాజ్యాంగం ప్రవేశపెట్టిన రాజునుండి మనము గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని 1947 ఆగస్టు 29వ రాజ్యాంగ రచన డ్రాఫ్ట్ కమిటీ చైర్మన్ గా ఎన్నుకున్నారు ఆయన రాజ్యాంగం రాయటానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాలము పట్టింది రాజ్యాంగ సభ 11 సార్లు 166 రోజుల సమావేశం అయ్యారు 114 రోజులు రాజ్యాంగాన్ని రాయడానికి పట్టిన సమయం 7635 సవరణలు వివిధ మతాల నుంచి రాష్ట్రాల నుంచి చిన్న చిన్న ప్రాంతాల నుండి ప్రతి వాదనలు చేర్పించి ఆయన పర్యవేక్షించారు 26 నవంబర్ 1949 చివరిసారిగా భారత ప్రజలమైన మనకు సామ్యవాద గణతంత్ర దినోత్సవం గా ఏర్పాటు చేయాలని సామాజిక ఆర్థిక రాజకీయ స్వేచ్ఛ సమానత్వం న్యాయం ఆలోచనా విధంగా రాశారు. అదే ఆలోచనతో మన జాతీయ అధ్యక్షులు సింగమల వెంకట రమణయ్య మానవ హక్కుల పరిరక్షణ సంస్థ 2018 సంవత్సరంలో ఈ సంస్థ రిజిస్టర్ చేయబడిందని నాటినుండి ప్రజల సమస్యలపై పోరాడుతుందన్నారు. ఈ సంఘం శాఖలు నాలుగు రాష్ట్రాలలో 600 మంది సభ్యులతో ముందుకు పోతుందన్నారు. ఈ సంస్థ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తుందన్నారు.

ప్రభుత్వం సరైన మార్గంలో నడిచేందుకు సామాన్యు ల బాధలు తీర్చేందుకు ఈ సంస్థ ఎప్పుడు కృషి చేస్తోందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నెల్సన్ మండేలా మదర్ తెరిసా లాంటి మహామహుల ఆదర్శాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసేలా ప్రయత్నం చేస్తామన్నారు. అని మద్దూరి శ్రీనివాసరావు అన్నాడు ఈ కార్యక్రమంలో జన్మల వాసు, డేవిడ్ రాజు. బాలకృష్ణ . పాండు రంగారావు . తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నుంచి వైసీపీలో చేరిక





**ఎమ్మిగనూరు ప్రజాపాలన న్యూస్:** ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సమక్షంలో చిన్న మర్రివీడి గ్రామ వైసీపీ నాయకులు బి. చంద్ర శేఖర్ నాయుడు, వాసు, బసన్న ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు చేరిక ఎమ్మిగనూరు నియోజకవర్గం గోనెగండ్ల మండల పరిధిలోని చిన్న మర్రివీడి గ్రామానికి చెందిన చెనగల రాజు, రాము భుపాల్, లక్ష్మీ ప్రసాద్, జగన్మోహన్, వి. దొరబాబు, బాస్కర్ నాయుడు, ప్రభకార్, రుక్మన్న, లక్ష్మన్న, గిర్ని రామంజినేయులు, రవి లతో పాటు పలు కుటుంబలు చిన్న మర్రివీడి గ్రామ వైసీపీ నాయకులు బి. చంద్ర శేఖర్ నాయుడు, వాసు, బసన్న ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సునీల్ కుమార్, ధర్మాకారి నాగేశ్వర రావు, సోషల్ మీడియా టీం సయ్యద్ చాంద్ పాల్గొన్నారు.

# రెప రెపలాడిన మువ్వన్నెల జండా

**రాజుపాలెం జనవరి 26 ( ప్రజాపాలన :** రాజ్యాంగం రూపకల్పనతోనే భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యం లభించిందని తహశీల్దార్ కటకం నగేశ్ అన్నారు. బుధవారం తహశీల్దార్ కార్యలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా మండల ప్రజలకు 72 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మేధావుల కృషి ఫలితంగా సమున్నతమైన రాజ్యాంగం ఆవిష్కృతమైందన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, రాజ్యంగం రూపకల్పనతోనే సంపూర్ణ స్వరాజ్యం లభించిందన్నారు. . ప్రపంచంలోనే ఉన్నతమైనది భారత న్యాయ వ్యవస్థ అన్నారు. రాజ్యాంగంతో దేశ పౌరలందరికీ హక్కులు, బాధ్యతలు సమానంగా వర్తించాయన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు నాగ శిరీష ,తులసి ,పుల్లయ్య ,దుర్గాబాయి ,నారాయణ ,హసన్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు



**సత్తనపల్లి, ప్రజా పాలన :** మువ్వన్నెల జెండా ను ఆవిష్కరించిన సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ జియావుద్దీన్ ఈ కార్యక్రమంలో రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి నరేంద్రరెడ్డి పాల్గొనినారు. సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని భారత రాజ్యాంగం చాలా గొప్పది అని కొనియాడారు. తదనంతరం న్యాయవాదులకు వారి కుటంబ సభ్యులకు బార్ కౌన్సిల్ వారు జారీ చేసిన హెల్త్ కార్డ్సను న్యాయవాదులకు న్యాయమూర్తులు అందజేసినారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగూరి అజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు,కార్యదర్శి, కోటేశ్వరరావు,విష్ణు,సహాయ కార్యదర్శి,శివ మహిళా ప్రతినిధి,కొటేశ్వరమ్మ, సీనియర్ న్యాయవాదులు సూరిబాబు, దస్తగిరిరవు, నరసింహ శాస్త్రీ, చిన్నయ్య, వెంకటకోటయ్య, న్యాయవాదులు న్యాయవాది గుమస్తాలు , కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'గణతంత్ర దినోత్సవ వేడుకల్లో' ఎస్ఐ కిరణ్



**బాపట్ల, ప్రజాపాలన :** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బాపట్ల తహశీల్దార్ కార్యాలయ మందు జాతీయ జండా ఆవిష్కరించిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కార్యదర్శి నారాయణ భట్ పాల్గొని గణతంత్ర దినోత్సవ విశిష్టత గురించి ఉపన్యసించారు.సభకి తహశీల్దార్, కె. శ్రీనివాస్ అధ్యక్షత వహించగా , సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీసు శ్రీ కిరణ్ పాల్గొని సందేశం అందించారు. పోలిస్ సెలెక్షన్స్ కు శిక్షణ పొందుతున్న యువతకు ఉద్దేశించి, డి.ఎస్పి. వి శ్రీనివాస రావు,. ఎస్.ఐ. లు కిరణ్ రెడ్ క్రాస్ కార్య దర్శి నారాయణ భట్ శిక్షణ-విజయ సోపానాలపై అవగహన కల్పించి రెడ్ క్రాస్ తరఫున వారికి మిఠాయిలు పంపిణి చేశారు ఈ కార్యక్రమం లో దేశరాజు రమణ ..రామ సుబ్బారావు ..టి ప్రసాద రెడ్డి పాల్గొన్నారు.

# మదర్ ఫాదర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు స్వీట్లు మరియు బిస్కెట్ పాకెట్లు పంపిణీ

**రాజుపాలెం, ప్రజాపాలన :** గుంటూరు జిల్లా అనుపాలెం గ్రామంలో స్థాపించినా లిమదర్ ఫాదర్ మెమోరియల్ ఫౌండేషన్లి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వేముల ధనుంజయ గోపి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు పిడుగురాళ్ల లో ఉన్నటువంటి సాయి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు స్వీట్లు మరియు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశాము అన్ని అన్నారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ గతంలో నాలుగు సార్లు ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు సహాయం చేయడం జరిగిందన్నారు. ఎల్లపుడు



ఆశ్రమ అభివృద్ధికి సహాయంగా నిలుస్తాము అన్ని అన్నారు. అనంతరం సాయి వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు లక్ష్మి నరసింహ మూర్తి మాట్లాడుతూ చిన్న వయసులోనే మదర్ ఫాదర్ మెమోరియల్ ఫౌండేషన్ స్థాపించినా ఫౌండేషన్ చైర్మన్ వేముల ధనుంజయ గోపి ఇలాంటి సేవా కార్యక్రమలు చేయడం చాలా గొప్ప విషయం అన్ని అభినందించారు. ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ వాలంటీర్స్ నాగశ్రీనివాసరావు సత్యనారాయణ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

# బీజేపీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**సత్తనపల్లి, ప్రజాపాలన:** తాడువాయి రాములు భవన్ లో పట్టణ బీజేపీ అధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు మక్కెన వేణు గారి సౌజన్యంతో కార్యక్రమం జరిగింది. దీనిలో ముఖ్య అతిధు లుగా ప్రముఖ న్యాయవాది బీజేపీ నాయకులు పక్కాల సూరిబాబు మరియు బీజేపీ మహిళా రాష్ట్ర కార్యదర్శి పుట్టి లక్ష్మీ సాంబ్రాజ్యంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూరిబాబు గారు మాట్లాడుతూ "భిన్నత్వంలో ఏకత్వం "భారతదేశంలో సాధ్యం అయింది అని,దేశ గొప్పతనం,దేశ భక్తి అనేక విషయాలు తెలిపారు. పుట్టి సాంబ్రాజ్యము మాట్లాడుతూ అనేక మంది మహిళలు కూడా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు అని అనేక విషయాలు గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నలబోతు వెంకటేశ్వర్లు,




పగడాల సాంబశివరావు, మక్కెన వేణు,ప్రముఖ న్యాయవాది చలువాది చిన సత్యనారాయణ, బీజేపీ మహిళా నాయకురాలు బొడాల సీతాదేవి, నాయకులు తాడువాయి సురేష్, పులిపాటి శ్రీరామమూర్తి, ఎస్.ఎమ్.ఏ గఫూర్, చందోలు వెంకట మల్లికార్జునరావు, పెరిపోగు విక్టర్, దమ్మలపాటి వెంకటేశ్వర్లు, శ్రీ కాకుమాను కొండలు, తెలప్రోలు బసవ శంకర్, చలువాది హరికుమార్, గుంటూరు వెంకట గోవిందరావు, కొల్లిపర భాస్కర్, ఛత్రి శ్రీనివాస సింగ్, ఎవ్ం. జగన్నాథ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రాజుపాలెం మండలం వీరమ్మ కాలనీలో గణతంత్ర దినోత్సవం



**రాజుపాలెం, ప్రజాపాలన :** దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో రాజుపాలెం జెడ్ పి టి సి అభ్యర్థి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఆశ్రమంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకు మధ్యాహ్నం పూట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమానికి మా వంతు ఎప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని ఆయన తెలిపారు అదేవిధంగా ఆశ్రమం ఆవరణములో గణతంత్ర సందర్భంగా ఆశ్రం చైర్మెన్ గరికపాటి శంకర్రావు జెండా ఆవిష్కరించారు అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి రాంబాబు తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కోడెల కార్యాలయంలో 72వ గణతంత్ర దినోత్సవం



**సత్తెనపల్లి, ప్రజా పాలన :** ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముందుగా ఎస్సీ నాయకులు మాజీ కౌన్సిలర్ బలిజేపల్లి సురేష్. పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షులు కంభంపాటి అబ్రహం. ఎస్ టి సెల్ నాయకులు పురుషోత్తం నాయక్ . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మా గాంధీ గారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఎగుర ఎగరవేశారు అనంతరం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సయ్యద్ పెద కరిముల్లా మాట్లాడుతూ ఈరోజు నైతిక విలువలు కాపాడబడుతుంది అంటే దానికి కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మనకు అందించిన రాజ్యాంగం కారణమని రాజ్యాంగ స్ఫూర్తితోనే ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనైతిక విధానానికి నిన్న జరిగిన కోర్టు తీర్పు ముఖ్యమంత్రి జగన్ కు రాష్ట్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అని నాయకులు ఎంతటివారైనా రాజ్యాంగానికి లోబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పూజల వెంకట కోటయ్య రాజుపాలెం మాజీ కన్వీనర్ నరసింహారావు అంచుల. పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వర రావు. పార్టీ నాయకులు యర్రా వెంకటేశ్వరరావు. కొల్లి మల్లికార్జున రావు. గుర్రం వెంకటేశ్వరరావు. రాంబో బుడే. పోతుగంటి నరసింహారావు. పసుపులేటి లింగేశ్వరరావు. బండారుపల్లి నాగరాజు. గాలి ఆంజనేయులు. దర్శి సురేష్. కలే టి శీను. శిఖ కొండలు. షేక్ నన్నేసా. తోట శీను. ఇబ్రాయిల్. సయ్యద్ మహబూబ్ షరీఫ్. మల్లాల జగదీష్. కల్లూరు చంద్ర శేఖర్. నూర్ భాషా జాన్ బాబు. షేక్ మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సత్తనపల్లి, ప్రజాపాలన :** ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల అన్ని రాజ్యాంగ కంటే భారత రాజ్యాంగం చాలా పెద్ద రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో ఉన్న ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను ప్రసాదించే ఎలా చేశారు మరియు కుల మత వివక్షత లేని గొప్ప రాజ్యాంగం అని దీనిని సక్రమంగా అమలు పరిస్తే భారతదేశం ఎంత అభివృద్ధి జరుగుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ వీసీసీ కార్యదర్శి మాదం శెట్టి వేదాద్రి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ బాషా, కొత్త లక్ష్మయ్య, షేక్ జలీల్,రేగళ్ల కోటిస్వామి,జెట్టి శేఖర్, గాండ్ల వెంకటేశ్వర్లు,నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు సిద్దులు మోహన్ రావు, శంకర్, కంభం పాటి వెంకటేశ్వర్లు గార్లపాడు లక్ష్మయ్య మాస్టారు నకిరేకల్ జడ్పిటిసి అభ్యర్థి షేక్ సైదా, ఆర్ కె మూర్తి ముత్తినేని నాగేశ్వరావు. మెకానిక్ శివ గుజ్జర్లపూడి కన్నా నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ నన్నే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు



# పేకాట రాయుళ్ల అరెస్ట్



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్కాయిపాలెం రోడ్ సమీపంలో ఉన్న ఖాళీస్థలంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సోమవారం రాత్రి 11 గంటల సమయంలో వేటపాలెం ఎస్ఐ కె కమలాకర్ తన సిబ్బందితో దాడి నిర్వహించగా పదిమంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో నగదు రూ 41,210/- స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్ట్ కు హాజరుపరుస్తున్నమన్నారు. ఈ దాడిలో సిబ్బంది ఎన్ వెంకటేశ్వర్లు, డి రవి, చైతన్య కుమార్, నారప రెడ్డి పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం చాలా గొప్పది : డా. చదలవాడ



**నరసరావుపేట. ప్రజాపాలన :** 72వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు గారు పాల్గొన్నారు ముందుగా త్రివర్ణ పతాకాన్ని మరియు తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి నరసరావుపేట నియోజకవర్గ ప్రజానీకానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు.

ఈ సందర్భంగా డా. చద లవాడ అరవింద బాబు మాట్లాడు తూ బ్రిటిష్ పాలకులు పరిపాలనలో బానిసలుగా,నిస్సహాయులుగా, జీవిస్తున్న మనకు ఎందరో మహానుభావులు జరిగిన స్వాతంత్ర పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు, మూలంగా బానిస సంకెళ్ళు తెంచుకొని మువెన్నల జెండాను ఎగురవేసి మనం ఈనాడు స్వచ్ఛంగా, జీవిస్తున్నాము. స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను కేవలం గోడలపైన కాకుండా మన అందరి హృదయాలను నిలుపుకోవాలని,మన భారత రాజ్యాంగ విలువ ఎంతో గొప్పదని,ఈ సందర్భంగా వారు అందరిని ఒకసారి స్మరించుకోవలిసిన బాధ్యత మన అందరిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. చదలవాడ అందరిచేత జాతీయ గీతాన్ని ఆలపించారు.

ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి వేల్పుల సింహాద్రి యాదవ్, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ్ శ్రీ, టిడిపి సీనియర్ నాయకులు రావేళ లక్ష్మి నారాయణ, మన్నన్ షరీఫ్,గడ్డం కరీముల్లా, యాడ్స్ వాలి, కడియం కోటి సుబ్బారావు, బడే బాబు,వనమా శివ, పెరికల రాయప్ప, మక్కెన ఆంజనేయులు, శంకర్ రావు, కోర్నేపాటి సంజీవరావు, మాతంగి బంగారం,బక్క రమ్య, రాధికా, విజయ, సైదమ్మా,అంజలి,బాషా, సుభాని, పోలయ్య,అనిల్ రాజు, నారాయణ,సాంబయ్య,రమేష్,మల్లికార్జున్ రావు,ఖలీల్,కావూరి శ్రీను నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల దృష్ట్యా అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు



**పొన్నూరు, ప్రజాపాలన :** పంచాయతీ ఎన్నికల దృష్టిలో గ్రామాల్లో అక్రమ మద్యం నిల్వలు , విక్రయాలు చేస్తే లాటినా చర్యలుంటాయని పొన్నూరు సెబ్ ఎస్సై జీ.శివరామ కృష్ణ హెచ్చరించారు. అలాగే పై చర్యలు ఎవరైనా చేస్తున్నారని సమాచారం ఉంటే 9948194493 నెంబరుకు సమాచారం అందించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా మద్యం నిల్వలు రవాణాపై గట్టి నిఘా పెట్టామని మంగళవారం తన కార్యాలయంలో విలేకరులకు తెలిపారు.ముమ్మరంగా వాహన తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు.

## ఆయుష్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌కు ఉత్తమ ప్రతిభా పురస్కారం



**పొన్నూరు, ప్రజాపాలన :** ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ నాయక్ కు ఉత్తమ ప్రతిభ పురస్కారం దక్కింది. 72 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గుంటూరు మంగళవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.శ్రీనివాస్ నాయక్ కోవిడ్ సమయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో చురుకుగా పాల్గొనుటకు గుర్తింపుగా ప్రభుత్వం ప్రశంసా పత్రంతో సత్కరించింది. శ్రీనివాస్ నాయక్ స్వస్థలం పొన్నూరు ప్రాంతం చినలింగాయ పాలెం గ్రామం. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం డాక్టర్ శ్రీనివాస నాయక్ ఈమని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాలలో విధులు నిర్వహిస్తున్నారు.

## లాగుడు పోటీల నిర్వహణకు రూ. లక్ష విరాళం



**నరసరావుపేట, ప్రజాపాలన :** సంక్రాంతి సంబరాలలో భాగంగా మన నరసరావుపేట నందు శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సహాయ సహకారాలతో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రైతులకు వ్యవసాయానికి ఎంతో సహాయపడే వృషభ జాతి కి పూర్వ వైభవం తెచ్చే దిశగా ఈ నెల 23 తారీఖున నుండి జిల్లా స్పోర్ట్స్ స్టేడియం లో జరుగుతున్న ఎద్దుల బండ లాగుడు పోటీలకు సహాయ సహకారాలు నేను అందిస్తాను అని జొన్నలగడ్డ గ్రామానికి చెందిన జవ్వాజి సాంబశివరావు ఒక లక్ష రూపాయలు మంగళవారం పార్టీ కార్యాలయంలో అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా లైసెన్స్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్మసాని కమలాకర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జవ్వాజి సాంబశివరావు కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పొన్నూరు, ప్రజాపాలన :** 72 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం పొన్నూరు పట్టణంలో ఘనంగా జరిగాయి. తొలుత స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఎగుర వేశారు. అనంతరం మునిసిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను శాసన సభ్యుడు ఎగుర వేసి వందనం సమర్పించారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో ,మాజీ సైనిక కార్యాలయంలో జాతీయ జెండాలను ఎమ్మెల్యే కిలారి ఎగురవేసి జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన అధికారులకు ,సిబ్బందిని ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు. మాజీ మునిసిపల్ చైర్పరన్ డాక్టర్ నల్లమోతు రూత్ రాణి, బోయిన నాగరాజు, బొద్దులూరి రంగారావు ఆయా శాఖల అధికారులు ,వైసీపీ నాయకులు నాజర్ ,సుబాని ,జానీ ,మొల్ల కరీం ,వహేదుల్లా పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ



నరసరావుపేట. ప్రజాపాలన : 72వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మునిసిపల్ శానిటేషన్ సిబ్బంది కి దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ హనీఫ్ , మిట్టపల్లి రమేష్ ,ఖాజావలి మాస్టర్, సురేంద్ర , మద్దిరెడ్డి నరసింహ రెడ్డి , మరియు నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక మండల కార్యాలయంలో 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. తహసీల్దారు కె ఎల్ మహేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి రిప్లబిక్ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియచేసి, మండల ప్రజానీకానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యాలయ ఉద్యోగులు, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి భారతదేశ రిప్లబిక్ డే ప్రాముఖ్యతను, దాని విలువను గూర్చి తెలియజేశారు. ఈ సందర్భముగా కళాశాల న్యూస్ లెటర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యన్ లక్ష్మణరావు, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.నాగేశ్వర రావు, డైరెక్టర్ సి సుబ్బారావు, వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు,అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ అఫ్ వేటపాలెంలో రోటరీ అధ్యక్షుడు జెండా ఆవిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, స్వేచ్ఛా ఫలాలను అందించిన స్వాతంత్ర సమర యోధుల ఆకాంక్షలను నెరవేర్చాలని తెలిపారు. భారతీయులందరు సోదర భావముతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి రవికుమార్, షేక్ ఖదీర్ బాషా, సీతారాం, కె శివరామకృష్ణ, డి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. జెడ్ పి బాలికోన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా హెడ్ మాస్టర్ పతాక ఆవిష్కరణ చేసి విద్యార్థులకు భారత రాజ్యాంగ నిర్మాణానికి బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి గురించి తెలిపారు. నేటి యువత దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. లక్ష్యాలను నిర్దేశించుకొని ఆచరాణాత్మకముగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెనుగంచిప్రోలు, జనవరి 26 (ప్రజాపాలన) :** పోలీస్ స్టేషన్‌లో 72వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎస్సై గరికపాటి రామకృష్ణ జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు అనంతరం సిబ్బందికి, సచివాలయం మహిళా పోలీసులకు, చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## రైతు వ్యతిరేక మూడు వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలి




**నందిగామ, జనవరి 26 ప్రజాపాలన :** రైతు వ్యతిరేక 3 వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో రైతు లు చేస్తున్న పోరాటం విజయవంతం కావాలని నంది గామ గాంధీ సెంటర్ లో నిర్వహించడం జరిగింది రై తు కవాతు నిర్వహించడం జరిగింది.ఈ కవాతు లో ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మూడు వ్యవసాయ చట్టాలను ర ద్దు చేయాలని డిమాండ్ చేశారు ఢిల్లీలో లక్షలాది మంది రైతులు జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా రెండు లక్షల ట్రాక్టర్లతో కేంద్ర ప్రభుత్వానికి మూడు చట్టాలను రద్దు చేయాలని నిరసన తెలియజేస్తున్న రైతులకు మద్దతుగా నందిగామ గాంధీ సెంటర్ లో రైతు సంఘాలు ప్రజా సంఘాలు వివిధ కార్మిక సం ఘాలు ,టీవీ మెకానిక్ యూనియన్లు కూడా మద్దతు తెలియజేశాయి.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నా యకులు చనుమోలు సైదులు, చుండూరు సుబ్బారా వు ,కె గోపాల్, సయ్యద్ కాశం ,వెలగలేటి రామయ్య ,కామా శీను, రైతులు ఎర్ర శీను, పోపూరి బ్రహ్మం ,కట్టా చామంతి, నల్లని శీను, జె.దమోదర్ వెంకయ్య పోల్గొన్నారు.

## ఆయుష్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌కు ఉత్తమ ప్రతిభా పురస్కారం



**పొన్నూరు, ప్రజాపాలన :** ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ నాయక్ కు ఉత్తమ ప్రతిభ పురస్కారం దక్కింది. 72 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని గుంటూరు మంగళవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.శ్రీనివాస్ నాయక్ కోవిడ్ సమయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో చురుకుగా పాల్గొనుటకు గుర్తింపుగా ప్రభుత్వం ప్రశంసా పత్రంతో సత్కరించింది.శ్రీనివాస్ నాయక్ స్వస్థలం పొన్నూరు ప్రాంతం చినలింగాయ పాలెం గ్రామం.ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం డాక్టర్ శ్రీనివాస నాయక్ ఈమని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాలలో విధులు నిర్వహిస్తున్నారు.

## 60 బాటిళ్ల అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**పొన్నూరు, ప్రజాపాలన :** అక్రమంగా తరలిస్తున్న 60 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన మంగళవారం పొన్నూరు పట్టణంలో చోటు చేసుకుంది. అర్బన్ పోలీసుల కథనం మేరకు స్థానిక మామిళ్లపల్లి బస్టాండ్ లో కాకుమాను మండలం గరికపాడు గ్రామానికి చెందిన ముప్పిరి శెట్టి రమేష్ బాబు అక్రమంగా మద్యం తరలిస్తున్నాడు. ఎస్సై హాషీమ్ కు సమాచారం రావడంతో సిబ్బంది తో దాడి చేసి రమేష్ బాబును అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 60 ఖ్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి

**అమరావతి, జనవరి 26 (ప్రజాపాలన) :** సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తామని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ ఛైర్మన్ వెంకట్రామిరెడ్డి అన్నారు. ఎన్నికలు జరపవద్దని తాము ఎప్పుడూ అనలేదని.. కరోనా వల్ల ఉద్యోగులకు ఇబ్బందులు వస్తాయనే చెబుతున్నామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికలకు సహకరిస్తామన్నారు. సీఎస్‌ను కలిసి తమ సమస్యలను చెప్తామని. మహిళా ఉద్యోగులను ఎన్నికల నుంచి మినహాయించాలని ఆయన కోరారు. క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి ఉద్యోగం చేశామన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. గతంలో ఉద్యోగులను ఢిల్లీ తీసుకెళ్లి బీజేపీని ఓడించాలని టీడీపీ చెప్పలేదా?. పోలవరం, నవనిర్మాణ దీక్షలకు బస్సులు పెట్టి ఉద్యోగులను తరలించ లేదా? అని వెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. వార్డుమెంబర్‌గా కూడా గెలవలేని వారు ఉద్యోగుల గురించి మాట్లాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.

## మూడు రాజధానుల ఏర్పాటు తథ్యం

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాన్ని కిందటి నెల 25వ తేదీన ప్రారంభించిందని దశలవారీగా 30 లక్షల మందికి పైగా లబ్దదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తోందని గవర్నర్ అన్నారు. ఇక అమ్మఒడి ద్వారా తల్లుల ఖాతాల్లో రూ.13121 కోట్లు వేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 2436 జబ్బులకు చికిత్సలు అందిస్తున్నామని చెప్పారు. రూ.16300 కోట్లతో పలు ఆసుపత్రుల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి కోసం అన్ని రంగాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కరోనాను సమర్థంగా ఎదుర్కొని కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలు పొందినట్లు చెప్పారు. రాష్ట్రంలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడుతోన్న వారిని కఠినంగా శిక్షంచడానికి అవసరమైన చర్యలను తీసుకుంటోందని గవర్నర్ అన్నారు. శాంతిభద్రతలకు భగ్నం కలిగించే వారు ఎప్పటికైనా శిక్షార్హులేనని చట్టపరంగా వారిపై కఠిన చర్యలను తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

గణతంత్ర వేడుకలకు హాజరైన సీఎం జగన్

విజయవాడ: ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 72వ గణతంత్ర వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. మంత్రులు, సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, డీజీపీ గౌతం సవాంగ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ పతాకం ఆవిష్కరించిన అనంతరం గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ ప్రసంగిస్తూ... ' రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన అజెండాతో ఉంది. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. భిన్నత్వంలో ఏకత్వం అనేది మా సిద్ధాంతం. కొందరు ప్రజల మధ్య శాంతిని చెడగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారు. ఇలాంటి వారిని అడ్డుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలనే నవరత్నాల్లో ప్రకటించాం.

రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లు లేని వారికోసం ఇళ్ల పట్టాల కార్యక్రమం ద్వారా డిసెంబర్ 25న 31 లక్షల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టాం. రెండు దశల్లో పేదలకు ఇళ్లు అందించే కార్యక్రమాలు పూర్తి చేస్తాం. ప్రతి నెలా ఒకటో తేదీనే అర్హులందరికీ పెన్షన్లు అందిస్తున్నాం. అధికార వికేంద్రీకరణకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. విశాఖను పరిపాలన రాజధానిగా ఏర్పాటు చేస్తాం. విజయవాడను శాసన రాజధానిగా ఏర్పాటు చేస్తాం. కర్నూలును న్యాయ రాజధానిగా ఏర్పాటు చేస్తాం' అని గవర్నర్ తెలిపారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన 14 శకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. వివిధ శాఖలకు చెందిన శకటాలు ఆకట్టుకుంటున్నాయి.

## తిరుపతి... చాలెంజ్...

**తిరుపతి, జనవరి 26, (ప్రజాపాలన) :** తిరుపతి ఉప ఎన్నిక విషయంలో వైఎస్ జగన్ వ్యూహమేంటి? ఇప్పటి వరకూ ఆయన పట్టీపట్టనట్లే ఎందుకు వ్యవహరిస్తున్నారు? దానిని తన ప్రభుత్వ పనితీరుకు రిఫరెండంగా చూడాలని జగన్ భావిస్తున్నారా? అంటే అవుననే అంటున్నాయి పార్టీ వర్గాలు. తిరుపతి ఉప ఎన్నిక విషయంలో వైఎస్ జగన్ అంత సీరియస్ గా ఉన్నట్లు కన్పించడం లేదు. ఇప్పటి వరకూ అధికారికంగా అభ్యర్థిని కూడా జగన్ ప్రకటించలేదు. కొన్ని లీకులు మాత్రం బయటకు వచ్చాయి.తిరుపతి పార్లమెంటు సిట్టింగ్ స్థానం. వైసీపీ ఎలాగైనా దీనిని గెలుచుకోవాల్సి ఉంటుంది. కేవలం గెలుచుకుంటేనే సరిపోదు. అందుకు తగ్గ మెజారిటీ కూడా లభించాయి. గత ఎన్నికల్లో రెండు లక్షలకు పైగానే వైసీపీకి మెజారిటీ వచ్చింది. ఇప్పుడు కూడా అదే మెజారిటీ రావాల్సి ఉంటుంది. మెజారిటీ ఏమాత్రం తగ్గినా ప్రభుత్వం పనిఅయిపోయిందని గెలిచినా విపక్షాలు గేలిచేయడం ఖాయం. వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ గురుమూర్తి పేరును జగన్ ఖరారు చేశారంటున్నారు.అయితే ఇంతవరకూ దానిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టలేదనే చెబుతున్నారు. తిరుపతి పార్లమెంటు పరిధిలో ఆయన ఇటీవల కాలంలో పర్యటించింది లేదు. అమ్మఒడి రెండో దశ కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లాలోనే ప్రారంభించినా అది పట్టణానికే పరిమితమయింది. కాళహస్తి నియోజకవర్గంలో మాత్రం జగన్ ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇక గూడూరు, వెంకటగరి నియోజకవర్గాల్లో వైసీపీలోనే అసంతృప్తి ఉంది.వైసీపీ ఎమ్మెల్యేల్లో అధినాయకత్వంపై ఉన్న అసంతృప్తిని, కొందరి ఎమ్మెల్యేలపై క్యాడర్ లో ఉన్న ఆగ్రహాన్ని కూడా జగన్ తొలగించే ప్రయత్నం ఇంతవరకూ చేయలేదు. త్వరలోనే అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమావేశం అవుతారని చెబుతున్నా ఇంతవరకూ ఎవరికి బాధ్యతలను అప్పగించలేదు.

# జగన్‌కు న్యాయగండం..!

**విజయవాడ, జనవరి 26 (ప్రజాపాలన) :** జగన్ పట్టుదలతో ముఖ్యమంత్రి అయ్యారు. ఎన్ని కష్టాలు ఎదురయినా జగన్ తన కున్న టార్గెట్ ను రీచ్ అయ్యారు. ఎన్నో ఇబ్బందులు, ఆటుపోట్లను జగన్ ఎదుర్కొన్నారు. కానీ దేనికీ భయపడలేదు. వెనకడుగు వేయలేదు. కానీ ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్ తన చుట్టూ ఉన్న కోటరీ మీదనే ఆధారపడుతుండటం, ఆయన వద్ద ఉన్న న్యాయ సలహాదా రులు సయితం సరైన గైడెన్స్ ఇవ్వకపోవడంతోనే జగన్ విఫలమవుతున్నారన్న కామెంట్స్ సర్వత్రా వినపడుతున్నాయి. తొలి నుంచి జగన్ ప్రభుత్వానికి న్యాయస్థానాల నుంచి చిక్కులే ఎదురవుతున్నాయి. కొన్ని కేసుల్లో మొట్టికాయలు పడ్డాయి. మరికొన్ని కేసుల్లో ప్రభుత్వంపై అంక్షితలు పడ్డాయి. అయినా జగన్ న్యాయసలహాదారులు ఎవరూ సీరియస్ గా తీసుకోలేదు. దాదాపు 70 కేసుల్లో జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులొచ్చాయి. అయినా మార్పులేదు.

చివరకు పంచా యతీ ఎన్నికలపై మొన్న సుప్రీం కోర్టులో వేసిన పిటీషన్ సయితం ఒకరోజు ఆలస్యమవడానికి పిటీ షన్‌లో లోపాలేనన్న చర్చ జరుగు తుంది. ఇక స్థానిక సంస్థల ఎన్ని కల విషయంలోనూ, నిమ్మగడ్డ రమేష్ కుమార్ విషయంలోనూ జగన్ తెగేదాకా లాగారు. ఇది వాస్తవం. నిమ్మగడ్డ రమేష్ కుమార్ ను ఎన్నికల కమిషనర్ పదవి నుంచి తప్పించడం, కనగరాజ్ ను నియమించడం, మళ్లీ న్యాయస్థానం ద్వారా నిమ్మగడ్డ రమేష్ కుమార్ నియమితులు కావడం వంటివి ఆగ్రహావేశాలతో తీసుకున్న నిర్ణ యాలు జగన్ ను దెబ్బతీశాయని చెప్పక తప్పదు. రాజ్యాంగ వ్యవస్థ లతో గేమ్స్ వద్దు అన్న సంకేతాలను పంపింది.నిజమే 151 సీట్లతో ప్రజాభిప్రాయంతో గెలిచిన జగన్ కు అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. అనేక వ్యవస్థల ద్వారా విపక్షమే అడ్డుకుంటుందన్నది వాస్తవమే అయినా సహనం వహించాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ బద్ధంగానే వ్యవహరించాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టు తాజాతీర్పుతో నీరుగారి పోవాల్సిన అవసరం లేదు. ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి సేఫ్ ఎగ్జిట్ కావడమే అన్ని విధాలుగా మంచిదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది. పంచాయతీ ఎన్నికలపై సుప్రీంకోర్టు తీర్పు విషయంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉన్నత స్థాయి సమీక్ష జరుపుతున్నారు. అడ్వొకేట్ జనరల్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, డీజీపీ గౌతం సవాంగ్ లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశం దాదా పు మూడున్నర గంటలుగా సాగుతుంది. సుప్రీంతీర్పు పై ఏం చేయాలన్న దానిపై జగన్ ఇంకా చర్చిస్తూనే ఉన్నట్లు తెలుస్తోంది. మరో వైపు నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రజారోగ్యం కోసమే ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేయాలని కోరామని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును తాము గౌరవిస్తున్నామని చెప్పారు. ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఎవరిపైనో పైచేయి సాధించాలన్న ఉద్దేశ్యం తమకు లేదని తెలిపారు. వ్యాక్సినేషన్ ప్రక్రియకు ఇబ్బంది కలుగుతుందని ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేయాలని కోరిందని ఆయన తెలిపారు. ఎస్ఈసీ నిర్ణయించినట్లుగానే ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉన్నత స్థాయి సమావేశంలో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీకి ప్రభుత్వం సహకరించాలని నిర్ణయించారు.

# అయోధ్య కోసం జోరుగా విరాళాల సేకరణ

**విజయవాడ, జనవరి 26, (ప్రజాపాలన) :** రాముడు త్రేతాయుగంలో ఈ లోకాన్నీ శాసించాడు. రామ బాణం ముందు వేరేదీ అసలు పని చేయదు. రాముడు మాటకు ఎదురు లేదు, తిరుగులేదు. ఇక రామభక్తి కూడా అలాంటిదే. రాముడుని తలంచుకుంటే ఎంతటి గంభీర సాగరాలనైనా కూడా చిటికలో దాటేస్తారు. అంతటి రామశక్తి ముందు ఎవరూ నిలువలేరు కూడా. ఇదిలా ఉంటే రాముడి పవర్ ఎంటో ఆధునిక భారత రాజకీయం చవి చూసింది. ఉత్తర భారతాన మూడు దశాబ్దాలుగా అయోధ్య, రాముడు ఎంతలా ప్రభావితం చేశాయో వేరేగా చెప్పనక్కరలేదు.ఇక ఇపుడు అయోధ్య రాముడు కల సాకారం అవుతోంది. ఆలయ నిర్మాణానికి గత ఏడాది ప్రధాని మోడీ శంఖుస్థాపన చేశారు. రెండేళ్ళలో మహత్తరమైన రామ మందిరం



అయోధ్యలో నిర్మాణం కానుంది. 1500 కోట్ల రూపాయలతో రాముడి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. దీనికి కావాల్సిన మొత్తాన్ని ఇస్తామని ఎంతో మంది బడా నాయకులు, పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. అయినా రామ మందిర నిర్మాణ కమిటీ నో చెప్పింది. అందరూ తలా కొంత వేసి ఇస్తే 130 కోట్ల మంది ప్రజల భాగస్వామ్యంతో రాముడి కోవెల భవ్యంగా తయారవుతుంది అని పేర్కొంది. దాన్ని ఇపుడు బీజేపీ రాజకీయంగా బహు చక్కగా వాడుకుంటోంది. అయోధ్య గుడికి విరాళాలు అంటూ ఏపీలో ఎక్కడికక్కడ బీజేపీ ప్రచారం మొదలెట్టింది.రాముడు కోవెల కోసం రూపాయి విరాళం ఇచ్చినా కూడా తీసుకుంటామంటూ బీజేపీ నేతలు చెబుతున్నారు. తమ వారి ద్వారా ప్రచారాన్ని చేయిస్తున్నారు. ముందుగా వారే విరాళాలు ఇస్తున్నారు. పల్లె సీమల్లో ఇపుడు రాముడి కోవెలకు విరాళాల సేకరణ జోరుగా సాగుతోంది. మరి ఇవాళ రూపాయి విరాళం అంటూ ముందుకు వస్తున్న కాషాయ పెద్దలు రేపటి రోజున రాముడికి ఒక్క ఓటు అంటూ ప్రచారం మొదలుపెడితే ఏపీలోని ప్రధాన రాజకీయ పార్టీలు దుకాణాలు సర్దుకోవాల్సిందే అంటున్నారు. ఇప్పటికే బీజేపీ హిందూ కార్డుని ఏపీలో తీసింది. ఆ వలలో డైరెక్ట్ గా టీడీపీ చిక్కుకుంటే వైసీపీ కూడా అదే దారిలోకి వస్తోంది.ఇవన్నీ ఇలా ఉంటే బీజేపీని ఎదుర్కొనే విషయంలో జగన్ కచ్చితంగా వ్యవహరించాల్సి ఉందని ఆ పార్టీలో డిమాండ్ వస్తోందిట. హిందూ ధర్మాన్ని తప్పనిసరిగా పాటిస్తూనే బీజేపీని రాజకీయాన్ని ఎండగట్టాలని కూడా పార్టీ నాయకులు గట్టిగా సూచిస్తున్నారుట. హిందూ విగ్రహాలపైన దాడులో ఉన్న రాజకీయ కుట్రను బట్టబయలు చేయడం ద్వారా ఎంతటి పెద్ద వాళ్లు ఏ పార్టీ వారు ఉన్నా సరే బయట పెట్టాలని కోరుతున్నారుట. కేవలం టీడీపీ మీద మాత్రమే విమర్శలు చేస్తూ బీజేపీని వదిలేస్తే అసలైన ముప్పు ఆ వైపు నుంచే పొంచి ఉందని అంటున్నారుట. ఏపీలో ఇప్పటికే రాజకీయాల్లోకి మతం చొచ్చుకు వస్తోందని వామపక్ష నేతలు నారాయణ రామకృష్ణ వంటి వారు ఆందోళన చేస్తున్నారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ వంటి వారు కూడా మతాన్ని రాజకీయాలకు దూరం పెట్టాలని సూచిస్తున్నారు. మరి బీజేపీని లైట్ తీసుకుంటే మాత్రం జగన్ కే చివరికి ఇబ్బంది అవుతుంది అంటున్నారు.

## టీడీపీ మాజీ ఎమ్మెల్యే శారదాంబ కన్నుమూత

అనంతపురం: జిల్లాలోని కల్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే శారదాంబ(83) కన్నుమూశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ శారదాంబ మృతి చెందారు. గతంలో టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆమె మృతికి చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. అలాగే నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు తమ సంతాపాన్ని ప్రకటించారు.

## సీఎస్ ఆదిత్యనాథ్‌ను కలిసిన ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు

(మొదటిపేజీ తరువాయి)

ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌దే బాధ్యత అని తెలిపారు.

**పీపీఈ కిట్లు ఇవ్వాలి..**

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు వ్యాక్సిన్ ఇచ్చే విధంగా ఎన్నికలను రీ షెడ్యూల్ చేయాలని ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు కోరారు. రేపటి భేటీలో ఎస్ఈసీ దృష్టికి తీసుకెళ్లాలని సీఎస్‌ను కోరామని చెప్పారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పీపీఈ కిట్లు ఇవ్వాలని ఆయన కోరారు.

## ఎన్నికల్లో ఏకగ్రీవాలకు ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహకాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించగా.. తాజాగా 2వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.5లక్షల ప్రోత్సాహకం అందిస్తామని వెల్లడించింది. 2వేల నుంచి 5వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10లక్షలు, 5వేల నుంచి 10వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.15లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపింది. అలాగే 10వేలకు పైన జనాభా ఉన్న పంచాయతీలకు రూ.20లక్షల ప్రోత్సాహకం అందించనున్నట్లు పేర్కొంది.

## కలెక్టర్ చేతులమీదుగా ప్రసంసాపత్రం అందుకున్న ఏ ఈ రామారావు



నరసరావుపేట :ప్రజాపాలన : కష్టే ఫలి అన్నారు పెద్దలు కష్టానికి తగిన గుర్తింపు లభించినప్పుడు వచ్చే సంతోషం వ ా ట ల్లో చెప్పలేనిది అలాంటి అవకాశాన్ని అందిపుచుకున్నారు నరసరావుపేట ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేస్తున్న చాట్రగడ్డ రామారావు. తన విధులతో పాటు కరోనా విజృంభిస్తున్న సమయంలో ఉన్నతధికారులు ఏ. ఈ. రామారావు కు పట్టణంలో రెడ్ జోన్ గా ప్రకటించిన వరవ కట్ట నోడల్ ఆఫీసర్ గా భాధ్యతలు అప్పగించారు,అలాగే ప్రభుత్వఏరియా వైద్యాశాలలో కూడా భాధ్యతలు అప్పగించారు కరోనా మహమ్మారితో బిక్కు బిక్కు మంటూ కాలం గడుపుతున్న ఏరియా ప్రజలకు ధర్యం చెపుతూ తను కూడా ఎంతో ధర్యం గా తనకు పై అధికారులు అప్పగించిన భాధ్యత లను ఎంతో సమర్ధవంతంగా నిర్వహించారు.ఈసందర్భంగా మంగళవారం రిపబ్లిక్ డే ని పురస్కరించుకొని గుంటూరు జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ ఉత్తమ అసిస్టెంట్ ఇంజనీర్ గా అభినందించి ఏ. ఈ రామారావుకు ప్రసంసా పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రామారావు తన విధులను గుర్తించిన ఉన్నతధికారులకు ధన్యవాదములు తెలిపారు.

## కరోనా కట్టడికి బైడెన్ కీలక నిర్ణయం!

(మొదటిపేజీ తరువాయి)

సహా 26 ఇతర యూరోపి యన్ దేశల నుంచి వచ్చే అమెరికా యేతర పౌరుల ప్రయాణాలపై మరోసారి ఆంక్షలు విధించేందుకు సిద్ధమౌతున్నట్టు అమెరికా వైట్ హౌస్ అధికారులు వెల్లడించారు. దక్షిణాఫ్రికాలో కొత్త రకం వైరస్ వెలుగులోకి రావడంతో ఆ దేశాన్ని కూడా ఈ జాబితాలో చేర్చే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. కాగా తాను అధ్యక్ష బాధ్యతల నుంచి తొలగిపోయే చివరి రోజుల్లో డొనాల్డ్ ట్రంప్ అప్పటి వరకూ అమలులో ఉన్న ట్రావెల్ ఆంక్షలను తొలగించిన సంగతి తెలిసిందే. ఆపై కరోనా కేసుల సంఖ్య మరింతగా పెరుగుతూ ఉండటంతో తిరిగి ఆంక్షలను విధించేందుకు బైడెన్ సమాయత్తం అవుతున్నారు.

## ఎర్రకోటపై ఎగిరిన రైతు జెండా

(మొదటిపేజీ తరువాయి)

ఎగురవేశారు. బారికేడ్లు, లాఠీలు, టియర్ గ్యాస్ ఆందోళనల మధ్య ట్రాక్టర్ పరేడ్ ఉద్రిక్తతలకు దారితీసింది. చివరకు వీటన్నిటినీ అధిగమించి వేలాదిగా ఎర్రకోటకు చేరుకోవడం విశేషం. మూడు కొత్త వ్యవసాయ చట్టాలను రద్దు చేయడం సహా తమ డిమాండ్ల సాధనకోసం దేశవ్యాప్తంగా రైతులు ఆందోళన చేపట్టారు. ప్రధానంగా రిపబ్లిక్ డే సందర్భంగా వేలాది ట్రాక్టర్లతో రైతులు చేపట్టిన కిసాన్ ట్రాక్టర్ ర్యాలీ ఉద్రిక్తంగా మారింది. సెంట్రల్ ఢిల్లీలోకి ఆందోళనకారులు చొచ్చుకురావడానికి ప్రయత్నించిన రైతులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్తితులు ఏర్పడ్డాయి. పోలీసులు రైతులపై బాష్ప వాయువు ప్రయోగించారు. లాఠీలతో విరుచుకు పడ్డారు. ఈ ఘర్షణలో అటు పోలీసులు, ఇటు రైతులు గాయపడిన సంగతి తెలిసిందే.

# ఎడ్ల బల ప్రదర్శనలో విజేతలకు బహుమతులు





నరసరావుపేట. ప్రజాపాలన : డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం నందు జరుగుతున్న ఎడ్ల బలప్రదర్శన కార్యక్రమకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి మరియు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కలిసి నాలుగు పళ్ళ విభాగం మరియు ఆరు పళ్ళ విభాగంలోని విజేతల బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## సేతుపతి.. ఇంటర్వెల్ లేకుండా 90 నిమిషాల్లోనే..!




విజయ్ సేతుపతి బాలీవుడ్ ఎంట్రీ సర్వత్రా ఆసక్తి పెంచుతోంది. అక్కడ స్టార్ హీరోయిన్ కత్రిన కైఫ్ సరసన సేతుపతి ఎంట్రీ ఇస్తుండడంతో హిందీ ఆడియెన్ లోనూ ఉత్కంఠ పెరిగింది. ఇది సౌత్ - నార్త్ ప్రాజెక్టుగా రూపాంతరం చెందిందన్నది ట్రేడ్ విశ్లేషణ. ఇక ఈ చిత్రానికి విశ్రాంతి (ఇంటర్వల్) లేదు అన్నది ఇప్పుడు మరో కొత్త ట్విస్టు. వరుస పెట్టి తెలుగు సినిమాల్లో కీలక పాత్రల్ని కొట్టేస్తున్న సేతుపతి దృష్టి ఇప్పుడు హిందీ చిత్రసీమపై పడడంతో దానిపై అభిమానులు ఆసక్తిగా ముచ్చటించుకుంటున్నారు. తన చివరి చిత్రం అంధాధున్ తో మంచి హిట్ సాధించిన బాలీవుడ్ దర్శకుడు శ్రీరామ్ రాఘవన్.. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం చాలావరకు పూణే- ముంబై లోని కొన్ని రియల్ లొకేషన్లలో తెరకెక్కుతోంది. అలాగే రన్ టైమ్ కూడా చాలా తక్కువ. హాలీవుడ్ తరహాలో కేవలం 90 నిమిషాల నిడివి మాత్రమే ఉంటుందట. ఇంకా టైటిల్ నిర్ణయించని ఈ చిత్రం షూటింగ్ కేవలం ముప్పై రోజుల్లో పూర్తి చేయనున్నారని తెలిసింది. ఏప్రిల్ నుంచి సెట్స్ పైకి వెళుతున్నారు.

## ప్రేమలో పడిన రేణు దేశాయ్!



రేణు దేశాయ్ తన రెండో పెళ్లి గురించి ప్రస్థావించి ఇదివరకూ పవన్ అభిమానుల ఆగ్రహానికి గురైన సంగతి తెలిసినదే. వారు తమ అభిమాన హీరోకు మాజీ భార్య కావడం వల్ల రేణును ఆ కోణంలో చూడలేమని ఖరాకండిగా చెప్పారు. ఆ తర్వాత సోషల్ మీడియా వేదికలపై రేణు దేశాయ్ తన స్వేచ్ఛా భావాల్ని యథేచ్ఛగా ఆవిష్కరించడం సంచలనమే అయ్యింది. రేణు ఆ ఘటనలో తన బాధను నిరభ్యంతరంగా వ్యక్తం చేశారు. తరువాత ఆమె రెండవ వివాహం గురించి మాట్లాడలేదు. తాజాగా మరోసారి ఆమె ప్రేమలో ఉన్నానని అధికారికంగా మనసు విప్పడం వేడెక్కిస్తోంది. కానీ ఈసారి తన ప్రేమ ఎవరిపై అంటే... పెంపుడు కుక్కపై అని తెలిసింది. ఆ పెట్ డాగ్ పేరు ప్లూటో. రేణు దేశాయ్ సోషల్ మీడియాలో ఈ విషయాన్ని ప్రకటించడంతో పవన్ అభిమానుల్లోనూ వైరల్ అవుతోంది. అక్కినేని అమల.. త్రిష లానే రేణు పెంపుడు జంతువులతో సమయం స్పెండ్ చేసేందుకు ఎంతో ఆసక్తిగా ఉంటారు. రేణు దేశాయ్ ప్రస్తుతం బుల్లితెర షోలతో పాటు వెండితెరపై క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణించేందుకు ప్రయత్నిస్తున్నారన్న సమాచారం ఉంది. అలాగే కుమారుడు అకీరా నందన్‌ని హీరోని చేయాలన్నది తన ప్లాన్. అడవి శేష్ నటిస్తున్న మేజర్ లో పవన్-రేణు జంట వారసుడు అకీరా నటిస్తున్నారని ఇంతకు ముందు ప్రచారమైంది. కానీ దానిని అధికారికంగా కన్ఫామ్ చేయలేదు. అలాగే కుమార్తె ఆద్య ప్రస్తుతం స్టడీస్ ని కొనసాగిస్తోంది.

## పొట్ట దిగువ స్ట్రెచెస్.. దొరికిపోయాక మలైకా ఇలా జాగ్రత్త..!




ఫిట్నెస్ ఫ్రీక్ మలైకా అరోరా ఒంపు సొంపులు రూపలావణ్యం గురించి అభిమానులు ఎంతో ఆసక్తిగా మాట్లాడుకుంటారు. 50 వయసుకు చేరువైనా ఇంకా టీనేజీ మిసమిసలతో మలైకా ఇచ్చే ట్రీట్ ని ఎవరూ మరువలేరు. ఇక జిమ్ యోగా డ్రెస్సుల్లో టైట్ ఫిట్స్ తో కనిపించి యూత్ గుండెల్లో మంటలు పెట్టడం ఈ అమ్మడికి రెగ్యులర్ హ్యాబిట్. కానీ ఉన్నట్టుండి మలైకా ఒక రాంగ్ రీజన్ తో కెమెరా కంటికి చిక్కింది. ఆ ఫోటోలో తన నడుము చుట్టూ స్ట్రెచెస్ ఆశ్చర్యపరిచాయి. ఇన్నాళు బాగానే కవర్ చేసింది. ఎంత దాచాలన్నా దాచనిది వయసు.. ఇప్పుడు దొరికిపోయిందిగా!! అంటూ కొందరు కామెంట్లు చేశారు. మలైకా అరోరా ఈ ఫోటోలో ఓల్డ్ ఉమెన్‌లా కనిపించేసరికి ఓవర్ విజిబుల్ స్ట్రెచ్ మార్క్స్ అన్న కామెంట్లు పదే పదే పోస్ట్ చేశారు నెటిజనం. అయితే కొందరు నెటిజనులు తనను సమర్థించిన వారు లేకపోలేదు. స్ట్రెచ్ మార్కులు గర్భం ధరించిన తరవాత ఆడవారికి చాలా సహజం. బరువులో ఆకస్మిక మార్పు కనిపిస్తుంది. ఇటీవల తన సోషల్ మీడియా పోస్టుతో ఫినెస్ లక్ష్యాలను నిర్దేశించుకున్న మలైకా అరోరాను ముంబైలోని ఫోటోగ్రాఫర్ లు ఇలా బుక్ చేశారు. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో కనిపించడంతో చాలా మంది నెటిజన్లు స్ట్రెచ్ మార్కుల ను చూపిసన్తూ ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఇది సహజమైన విషయం అని చాలామంది ఆమెకు మద్దతుగా వచ్చారు. ఆమె పొత్తికడుపు కు దిగువగా యోగా ప్యాంటు ధరించింది. ఏదేమైనా తనపై వచ్చిన విమర్శల్ని తిప్పి కొట్టాలని నిర్ణయించుకుని యోగాభ్యాసాన్ని మరింత సీరియస్ గా చేస్తున్న ఫోటోల్ని మలైకా తాజాగా షేర్ చేసారు. ఈసారి సేతు బంధ నాసనాన్ని పరిచయం చేసారు. వెల్లకిలా పడుకుని విల్లులాగా నడుమును పైకి లేపాలి. చూసేందుకు ఫ్లైఓవర్ బ్రిడ్జిలా కనిపిస్తారు. దీనిని ఎంతో ఒడుపుగా చేస్తూ ఆశ్చర్యపరుస్తోంది మలైకా.

## అన్నయ్యకు ఇష్టమైన ఠాగూర్ కవిత.. నాగబాబు ఎమోషన్?



మనసుకు భయం లేకుండా ఎక్కడ ఉంది? .. తల ఎత్తుకుని తిరిగేస్తున్నాం.. జ్ఞానం లేని చోట.. ఇరుకైన దేశీయ గోడల ద్వారా ప్రపంచాన్ని శకలాలుగా విభజించలేదు. సత్యం లోతు నుండి పదాలు బయటకు వస్తాయి. అలసిపోని ప్రయత్నం దాని చేతులను పరిపూర్ణత వైపు విస్తరించి ఉన్న చోట.. చనిపోయిన అలవాటు మసకబారిన ఎడారి ఇసుకలోకి స్పష్టమైన కారణం ప్రవహించలేదు. మనస్సు నిన్ను ఎప్పటికప్పుడు విస్తృతమైన ఆలోచనలోకి .. చర్య-స్వేచ్ఛా స్వర్గంలోకి నడిపించే చోట.. నా తండ్రి.. నా దేశాన్ని మేల్కొని ఉండనివ్వండి... రవీంద్రనాథ్ ఠాగూర్ భావోద్వేగ వచన కవిత్వమిది. మెగా బ్రదర్ నాగబాబు స్వయంగా ఈ వచనాన్ని మెగాభిమానుల కోసం షేర్ చేసి అందరికీ 72 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తాను చరణ్ చిరంజీవికొనిదెలాతో కలిసి జెండావందనం చేస్తున్న ఫోటోని కూడా షేర్ చేసారు. నేడు 72 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చిరంజీవి బ్లడ్ బ్యాంకు వద్ద అరుదైన దృశ్యమిది. ఈ వేడుకల్లో మెగాస్టార్ చిరంజీవి తో పాటు నాగబాబు.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్.. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి జెండాను ఎగురవేశారు. ఈ వేడుకలో చిరంజీవి బ్లడ్ బ్యాంకు టీం తో పాటు మెగా ఫాన్స్ కూడా పాల్గొన్నారు. మెగాభిమానులు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించి రక్తదానం చేశారు. అభిమానులను చిరంజీవి... రామ్ చరణ్ స్వయంగా పరామర్శించారు. మెగాభిమానుల ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్ విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి ఆచార్య చిత్రంతో బిజీగా ఉండగా నాగబాబు అదిరింది బుల్లితెర షోతో బిజీ. చరణ్ ఆచార్య సెట్స్ లో జాయిన్ కావాల్సిన టైమ్ కూడా వచ్చేసింది.

## టక్ జగదీష్ మార్చుకోబోతున్నాడా?



ఈ ఏడాది వేసవి రేసులోకి ముందుగా దిగిన సినిమాల్లో టక్ జగదీష్ ఒకటి. ఏప్రిల్ 16న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు చాలా రోజుల కిందటే ప్రకటిం చారు. నాని ఫ్యాన్స్ కూడా ఆ డేట్ను మార్క్ చేసి పెట్టుకున్నారు. పోటీ లేకుండా సోలోగా ఆ సినిమా రిలీజవుతుందని అంతా అనుకున్నారు. కానీ ఇప్పుడు మరో ఆసక్తికర మూవీ అదే రోజుకు ఫిక్సయింది. నాగచైతన్య సాయిపల్లవిల కలయికలో శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న లవ్ స్టోరీ ఏప్రిల్ 16నే విడుదల కానున్నట్లు అధికారిక ప్రకటన వచ్చింది. ఈ సినిమాపై అంచనాలు తక్కువగా ఏమీ లేదు. నాని సినిమాకు అతనే ప్రధాన ఆకర్షణ. కానీ లవ్ స్టోరికి నాగచైతన్యతో పాటు సాయిపల్లవి శేఖర్ కమ్ములల బ్రాండ్ కూడా తోడవుతోంది. ఈ సినిమా ప్రోమోలు కూడా బాగా ఆకట్టుకున్నాయి. అందులోనూ ఫిదా తర్వాత కమ్ముల తీస్తున్న సినిమా ఇది. ఈ సినిమా వెనుక చాలా పెద్దోళ్లే ఉన్నారు. నైజాంలో థియేటర్లపై మంచి పట్టున్న ఏషియన్ సినిమాస్ అధినేత సునీల్ నారంగ్ నిర్మించిన తొలి చిత్రమిది. అందుకే ఆయన దీన్ని ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అగ్ర నిర్మాత దిల్ రాజుతో కలిసి ఈ సినిమాను ఆయన విడుదల చేయబోతున్నారు.


ఇంత ప్యాడింగ్ ఉన్న సినిమాతో టక్ జగదీష్ పోటీ పడటం అంటే సవాలే. పైగా ముం దు వారమే వకీల్ సాబ్ వస్తుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో టక్ జగదీష్ సినిమా రిలీజ్ డేట్ మారొచ్చని.. వకీల్ సాబ్ కంటే ముందు ఏప్రిల్ తొలి వారంలో ఈ చిత్రం విడుదలయ్యే అవకాశముందని.. ఈ మేరకు సర్దుబాటు జరిగాకే లవ్ స్టోరి రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారని అంటున్నారు. అసలు టక్ జగదీష్ ఇంకా ముందుగా మార్చిలోనే వచ్చేస్తుందన్న ప్రచారం కూడా జరుగుతుండటం విశేషం.

## కీర్తి ఏడేళ్ల నిరీక్షణ ఫలించిన ఈ క్షణం




ఏడాది రెండేళ్లు కాదు... ఏకంగా ఏడేళ్లు వేచి చూసిందట. తన ఎదురు చూపులు ఎట్టకేలకు ఫలిం చినందుకు ఎంతో ఎగ్జయిట్ అయ్యింది మహానటి కీర్తి సురేష్. తన కీర్తి కిరీటంలో ఎన్ని కలికితురాళ్లు చేరినా కానీ ఇది తన లైఫ్ లో మెమ రబుల్ మూవీ అని ఎంతో ప్రత్యేక మైనదని ఎమోషన్ కి గురైంది. అయితే దానికి కారణమేమిటా? అని ఆరా తీస్తే.. ఈ చిత్రాన్ని తన తండ్రి గారైన సురేష్ కుమార్ నిర్మిస్తున్నారు. రేవతి సహ నిర్మాతగా ఉన్నారు. మోహన్ లాల్ చేతులమీదుగా లాంచింగ్ కార్యక్రమం జరి గింది. వాషి అనేది మూవీ టైటిల్. ఈ చిత్రంలో టోవినో థామస్ కథానాయకుడి గా నటిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ ను పంచుకుంటూ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఇలా వ్యాఖ్యానించారు. "నా ప్రియమైన స్నేహితుడు సురేష్ కుమార్ - రేవతి తదుపరి వెంచర్ వాషి మూవీ టైటిల్ను ఆవిష్కరిస్తున్నా. నేను సురేష్ ని కోరేది ఏమిటి అంటే.. ఈ కీర్తి ఆఫీషియల్.. ఎట్టోవినో విష్ణు జి రాఘవ్.. ఇలా వాషి బృందం చాలా ఉత్తమమైనది" అని వ్యాఖ్యా నించారు. ఏడేళ్ల నిరీక్షణ ఫలించిందని.. ఇది నా హృదయానికి దగ్గర గా ఉన్న ప్రాజెక్ట్ అని కీర్తి సురేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఒక ఆడ పిల్ల తన తండ్రి నిర్మించిన సినిమాలో నటించడం ఒక కల. అది తేలికగా వస్తుందనుకోవచ్చు.. కానీ ఖచ్చి తంగా ఏదీ తేలికగా రాలేదు! వాషి ని పరిచయం చేస్తున్నాం. ఒక చి త్రం కార్యరూపం దాల్చేందుకు ఏకంగా 7 సంవత్సరాలు పట్టింది.. అని కీర్తి తెలిపింది. మహేష్ సరసన సర్కారు వారి పాట.. గుడ్ లక్ సఖి అనే చిత్రాల్లో కీర్తి నటిస్తోంది. గుడ్ లక్ సఖి విడుదల కు రెడీ అవుతుం డగా.. సర్కార్ వారి పాట దుబాయ్ లో ప్రారంభమైంది. మరిన్ని కథలు వినే పనిలో ఉందిట కీర్తి.

## పవర్ స్టార్‌తో పూరీ మూవీ.. అదికూడా మహేష్ కథతో..?



పవర్ స్టార్ సినిమా అంటే.. కంటెంట్ కన్నా ముందు కటౌట్ నిలబడి ఉంటుంది. ఈ కటౌట్ కోసం ఫ్యాన్స్ మూడేళ్లుగా ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు సినిమా అనౌన్స్ చేసిన పవన్.. ఆ తర్వాత వరుసగా ప్రకటిస్తూనే పోతున్నాడు. ఎంత త్వరగా వీలైతే అంత ఫాస్ట్ గా.. ఎన్ని సినిమాలు కుదిరితే అన్ని తీయాలని టార్గెట్ గా పెట్టుకున్నాడు పవన్. అయితే.. ఇప్పటికే నాలుగు సినిమాలను లైన్ లో పెట్టిన పవర్ స్టార్.. ఇప్పుడు ఐదో సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ ఉందనే ప్రచారం సాగుతోంది. పవన్ రీ-ఎంట్రీలో ముందుగా వస్తున్న మూవీ వకీల్ సాబ్. ఈ చిత్రం షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. వచ్చే సమ్మర్‌లో ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఆ తర్వాత లైన్లో ఉన్న సినిమాలను కూడా త్వరగా ఫినిష్ చేయాలని చూస్తున్నాడు. మళయాలం మూవీ 'అయ్యప్పనుమ్ కోషియం' సినిమా మొదలైంది. ఈ సెట్స్ లోకి పవన్ అడుగు పెట్టారు కూడా. 40రోజుల్లోనే తన పార్ట్ మొత్తం పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నాడు పవన్. మరోవైపు క్రిష్ సినిమా షూటింగ్ స్పీడ్ కూడా పెంచనున్నాడు. వీటి తర్వాత.. హరీష్ శంకర్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలోనూ పవన్ సినిమాలు చేయబోతున్న విషయం తెలిసిందే. అయితే.. వీటితో పాటు మరో సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వబోతున్నట్లు సమాచారం. అది కూడా సూపర్ స్టార్ మహేష్ బాబు చేయాల్సిన ప్రాజెక్ట్ అని రూమర్స్ వస్తున్నాయి. పూరీ జగన్నాథ్-మహేష్ కాంబోలో రావాల్సిన ఈ మూవీ.. పదేళ్లుగా పేపర్ మీదనే ఉంది. 'జనగణమన' టైటిల్ తో దర్శకుడు పూరీ ఒక ప్రాజెక్ట్ ను తెరకెక్కించడానికి చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆ సినిమాను తీస్తే అగ్ర హీరోతోనే అనుకున్న బడ్జెట్ లోనే తీయాలని ఫిక్స్ అయ్యాడు. ఇందులో మహేష్ బాబును అనుకున్నాడట. అయితే.. ప్రిన్స్ ఈ ప్రాజెక్టుపై పెద్దగా ఇంట్రెస్ట్ చూపడం లేదని గతంలోనే టాక్ వినిపించింది. దీంతో.. ఈ కథను పవన్ కళ్యాణ్ కు చెప్పి ఒప్పించాలని పూరి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. పవన్ కళ్యాణ్ కూడా ప్రస్తుతం సందేశాత్మక సినిమాలను తీయాలనే ఆలోచనలో ఉన్నాడు. అంతేకాకుండా.. వేగంగా సినిమాలు ఫినిష్ చేయాలని చూస్తున్నాడు. సూపర్ ఫాస్ట్ గా సినిమాలు రూపొందించే దర్శకుల్లో పూరీ ఫస్ట్ ప్లేస్ లో ఉంటాడు. పైగా సందేశాత్మక చిత్రం. ఇలా ఇద్దరికీ కలిసొచ్చే కారణాలు చాలా ఉండడంతో.. ఈ ప్రాజెక్టు పట్టాలెక్కే ఛాన్స్ ఎక్కువగానే ఉందనే చర్చ సాగుతోంది. మరి ఏం జరుగుతుందనేది చూడాలి.

## బోటింగ్ బీచ్‌లో హంస విరహం



హంసా నందిని గత కొంతకాలంగా విహారయాత్రలతో బిజీ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే పలు అందమైన ఎగ్జోటిక్ బీచ్ లొకేషన్లలో ఈ అమ్మడు పర్యటించింది. అలాగే మున్నార్ లోని కొండ ప్రాంతంలో పచ్చందాల నడుమ వరుస ఫోటోషూట్లతో హీట్ పెంచింది. ఒక రకంగా కేరళ-మున్నార్ కి బ్రాండ్ అంబాసిడర్ గా మారి హంసానందిని చేసిన ప్రచారం యూత్ లో వైరల్ గానూ మారింది. తాజాగా మరోసారి హంస కొండ మెట్లు ఎక్కుతూ మున్నార్ నేచర్ ని ఆస్వాధిస్తున్న ఫోటోషూట్ హాట్ టాపిక్ గా మారింది. అక్కడ కొండలు కోనలు జలపాతాల వద్ద యోగా భంగిమలతోనూ హంస హీట్ పెంచింది. అయితే ఈ ట్రిప్ తో సంబంధం లేకుండా బీచ్ లొకేషన్ నుంచి త్రోబ్యాక్ ఫోటోని హంస తాజాగా షేర్ చేసింది. కళ్లు మూస్తే మీరు ఒక కొత్త లోకాన్ని చూస్తారు.. త్రోబయాక్.. మిస్సింగ్ ది బీచ్.. స్వాన్ స్టోరీస్ అంటూ వ్యాఖ్యను జోడించింది.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com